ప్రజాశక్తి

ఆదివారం 7 సెప్టెంబర్ 2025 8 పేజీలు




గుంటూరు పల్నాడు

ఎరువుల కొరత



పల్నాడు జిల్లా ముప్పాళ్లలోని జిడిసిఎంఎస్ విక్రయ కేంద్రం వద్ద యూరియా కోసం తోపులాట తలెత్తడంతో పోలీసులు, అధికారుల పర్యవేక్షణలో అందిస్తున్న సందర్భం.. వందలాదిగా తరలివచ్చిన రైతులు గంటల తరబడి ఎండలో నిరీక్షించినా యూరియా అందక పలువురు నిరాశతో వెనుదిరిగారు.

- ఆలస్యంగా మేల్కొన్న అధికారులు
- పొందుగుల చెక్‌పోస్టు వద్ద ప్రత్యక్షంగా కలెక్టర్ తనిఖీలు
- తెలంగాణకు అక్రమంగా తరలకుండా పరిశీలన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఎరువుల కొరత లేదని అధికారులు చెబుతున్నా క్షేత్ర స్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. ఈ రెండు జిల్లాల పరిధిలోని కొన్ని మండలాల నుంచి ఎరువులు తెలంగాణకు తరలిపోతున్నాయి. ప్రధానంగా పల్నాడు జిల్లా సరిహద్దులు పొందుగల, తంగెడ గ్రామాల మీదుగా ఉమ్మడి నల్గొండ జిల్లాలకు ఎక్కువగా ఎరువులు తరలిపోతున్నాయి. పల్నాడు జిల్లాకు చెందిన కొంత మంది వ్యాపారులు తెలంగాణలోని నల్గొండ, మిర్యాలగూడ, భువనగిరి, సూర్యాపేట జిల్లాలకు తీసుకువెళ్లి అధిక ధరలకు విక్రయించుకుంటున్నారు. ఇందుకు సంబంధించిన సమాచారంపై జిల్లా కలెక్టర్ నేరుగా రంగంలోకి దిగి పరిశీలిస్తున్నారు.

వాస్తవంగా గుంటూరు, పల్నాడు జిల్లాకు కేటాయించిన ఎరువుల కంటే వినియోగం తక్కువగానే ఉంది. నిర్దేశిత విస్తీర్ణంలో సాగు జరగ లేదు. దీంతో వినియోగం తగ్గింది. అయినా అవసరం అయిన వారికి ఎరువులు అందడం లేదు. గతరెండు నెలలుగా ఈ అక్రమ వ్యాపారం కొనసాగుతోంది. అయినా వ్యవసాయ శాఖ అధికారులు ఇప్పటి వరకు పట్టించుకోలేదు. ప్రధానంగా యూరియా, డిఎపి ఎరువులు ఎక్కువగా తెలంగాణకు డిమాండ్ ఉండటంతో ఇక్కడి వ్యాపారులు అక్కడి రైతులకు ఎక్కువగా సరఫరా చేశారు. మరికొంత మంది వ్యాపారులు ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన వ్యాపారులతో అవగాహన కుదుర్చుకుని రెండు నెలలుగా లావాదేవీలు కొనసాగిస్తున్నారు. నల్గొండ జిల్లాలో ముందుగానే సాగు ప్రారంభం కాగా పల్నాడు జిల్లాలో ఈఏడాది సాగు మందగమనంగా ఉండంతో ఎరువుల డిమాండ్‌పెద్దగా లేదు. గత నెల 13న భారీ వర్షాలతో సాగు పనులు ఊపందుకోవడంతో పల్నాడు జిల్లాలో ఎరువులకు డిమాండ్ ఏర్పడటంతో అప్పుడు అక్రమ రవాణా వ్యవహారం బయటపడింది. జిల్లాకు చెందిన రైతుల ఆధార్ కార్డులు, పాస్‌పుస్తకాల జిరాక్స్ కాపీలను చూపిస్తూ యూరియాను అక్రమ రవాణా చేస్తున్నారు. ఈ విషయం జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు దృష్టికి వెళ్లింది. స్పందించిన కలెక్టర్ అరుణ్‌బాబు వెంటనే చెక్‌పోస్టులు ఏర్పాటు చేయించారు. మూడ్రోజులుగా ఎరువుల అక్రమ రవాణాపై అధికారులకు కఠిన ఆదేశాలు ఇచ్చారు. బుధవారం ఎరువులను అక్రమంగా తీసుకువెళు ‌ండగా ముగ్గుర్ని అధికారులు పట్టుకుని కేసు నమోదు చేశారు. యూరియా తరలింపు వ్యవహారంలో ఒక ఉద్యోగి పాత్ర కూడా అధికారులు అనుమానిస్తున్నారు.



సీజ్ చేసిన ఎరువుల వద్ద అధికారులు

రూ.6.93 లక్షల ఎరువులు సీజ్

ప్రజాశక్తి-ముప్పాళ్ల

ఎరువుల దుకాణంలో తనిఖీలు చేపట్టిన అధికారులు రూ.6.90 లక్షల ఎరువులను సీజ్ చేయడంతోపాటు దుకాణంపై కేసు నమోదు చేశారు. మండలంలోని లంకెలకూరపాడులోని శ్రీ శ్రీనివాస ట్రేడర్స్ ఎరువుల దుకాణంలో గుంటూరు రీజినల్ విజిలెన్స్ విభాగం సర్కిల్ ఇనస్పెక్టర్ కె.చంద్రశేఖర్, వ్యవసాయ విజిలెన్స్ అధికారి సిహెచ్ ఆదినారాయణ, సత్తెనపల్లి ఎడిఎ బి.రవిబాబు,మండల వ్యవసాయాధికారి ఎస్.శ్రీధర్‌రెడ్డి శుక్రవారం ఈ తనిఖీలు చేశారు. శ్రీ శ్రీనివాస ట్రేడర్స్ ఎరువుల గోడౌన్‌లోని ఎరువులు నిల్వలు, స్టాక్ రిజిస్టర్‌లో ఉన్న నిల్వలకు వ్యత్యాసాన్ని గుర్తించి రూ.6 లక్షల 93 వేల విలువ చేసే 32.8 మెట్రిక్ టన్నులు ఎరువులను సీజ్ చేశారు. దుకాణంపై 6ఎ కేసు నమోదు చేసి కలెక్టర్ కోర్టునకు సమర్పించి ఎరువుల లైసెన్స్ రద్దుకు సిఫార్సు చేసినట్లు సిఐ కె.చంద్రశేఖర్ తెలిపారు. దుకాణంలో రికార్డుల నిర్వహణా సరిగా లేదన్నారు. సీజ్ చేసిన ఎరువుల్లో యూరియా 138 బ్యాగులు, ప్యారీ సూపర్ ఫాస్పెట్ 164 బస్తాలు, 20:20: 13 రకం 97 బస్తాలు, పొటాష్ 16 బస్తాలు, పొటాష్ గ్రాన్యూల్స్ 117 బస్తాలు ఉన్నాయి.



అమెరికా టారిఫ్ పెంపుపై నిరసనలు

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

భారత ఎగుమతులపై అమెరికా అధ్యక్షులు ట్రంప్ సుంకాలను 50 శాతానికి పెంచటాన్ని నిరసిస్తూ శనివారం గుంటూరు, పల్నాడు జిల్లాల్లో వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు జరిగాయి. గుంటూరు నగరంలోని హిమని సెంటర్ గాంధీ విగ్రహం వద్ద, పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని మార్కెట్ యార్డు కార్యాలయం సమీపంలో నిరసనలు చేపట్టగా నరసరావుపేటలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య, పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్, సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.మారుతి వరప్రసాద్, ఎంసిపిఐ (యు) జిల్లా కార్యదర్శి రెడ్ బాషా మాట్లాడారు. గుంటూరులో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, సిపిఎం జిల్లా నాయకులు దండా లక్ష్మీనారాయణ, సిపిఐ (ఎంఎల్) ప్రజాపోరు జిల్లా కార్యదర్శి పాటిబండ్ల కోటేశ్వరరావు మాట్లాడారు. అమెరికా టారిఫ్ పెంపు కారణంగా రాష్ట్రంలో ఆక్వా, టెక్స్‌టైల్ అండ్ గార్మెంట్స్ రంగాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయన్నారు. రొయ్యల ధరలు పడిపోవడంతో తీరప్రాంత రైతులు సంక్షోభంలో ఉన్నారన్నారు. వేలాది మహిళా కార్మికుల ఉపాధి ప్రమాదంలో పడిందని తెలిపారు. దేశ ఆక్వా ఉత్పత్తుల్లో 40 శాతం ఏపీ నుండే ఉన్నాయని, ఏటా రూ.2 వేల కోట్ల డాలర్ల విలువైన ఆక్వా ఉత్పత్తులపై ఈ ప్రభావం ఘోరంగా పడుతుందని వివరించారు. వీసా నిబంధనల కఠినతరం వల్ల విద్యార్థుల భవిష్యత్తు కూడా ఆగమ్యగోచరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. గుంటూరు జిల్లాలోనూ స్పిన్నింగ్ పరిశ్రమ ఇప్పటికే కుదేలైందని, టారిఫ్ ప్రభావంతో మరింత నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. మరోవైపు అమెరికా నుండి పన్నులు లేకుండా వ్యవసాయ

▶ 2లో



రుణాల్లో కౌల్దార్లకు ప్రాధాన్యమివ్వండి



సమీక్షలో మాట్లాడుతున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, వేదికపై కలెక్టర్, ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కౌలు రైతులకు పంట రుణాలతో పాటు, వివిధ పథకాల ద్వారా బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు చేయాలని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కోరారు. కలెక్టరేట్‌లో శనివారం జరిగిన బ్యాంకర్ల జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సంయుక్త సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం వ్యవసాయం చేస్తున్నది కౌలు రైతులే అని, భూ యజమానులకు కాకుండా కౌలు రైతులకే బ్యాంకర్లు పంట రుణాలు మంజూరు చేయాలని చెప్పారు. జిల్లా క్రెడిట్ యాక్షన్‌పై ప్రతి మూడు నెలలకు ఒకసారి బ్యాంకులు వారీగా, పతకాలు వారీగా మైక్రో లెవల్‌లో సమీక్షిస్తామని, లక్ష్యాలను బ్యాంకులు తప్పనిసరిగా అధిగమించాలని అన్నారు. జిల్లాలో ఈఏడాది మొదటి త్రైమాసికంలో పంట రుణాలు 22.67 శాతం, విద్యారుణాలు 8.2 శాతమే మాత్రమే ఇవ్వడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో దాదాపు 21 వేలమంది కౌలు రైతులకు సంబంధించి భూ యజమానులు రుణాలేమీ తీసుకోలేదని, వారికి పంట రుణాలు మంజూరు చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ సిసిఆర్‌సి కార్డులు జారీచేసిన వారికి పంట రుణాలు కచ్చితంగా ఇవ్వాలన్నారు. వ్యవసాయ శాఖ సహాయకులు బ్యాంకులకు ప్రతిరోజూ 10 మంది కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయించాలని చెప్పారు. సమీక్షలో ఎమ్మెల్యేలు టి.శ్రావణ్‌కుమార్, బి.రామాంజనేయులు, జి.మాధవి, నసీర్ అహ్మద్, యూనియన్ బ్యాంక్ డీజీఎం జవహర్, డిఆర్ఓ ఖాజావలి, లీడ్ బ్యాంక్ మేనేజరు మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

వేగంగా భూ సేకరణ

గుంటూరు ఛానల్ విస్తరణపై కేంద్ర మంత్రి చంద్రశేఖర్ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ఛానల్ విస్తరణ, పొడిగింపు పనులకు చేపట్టాలని అధికారులను కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కోరారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులతో కలసి కలెక్టరేట్లోని మినీ శంకరన్ హాల్లో ఇరిగేషన్ అధికారులతో మంత్రి సమీక్షించారు. అనంతరం

▶ 2లో

ఫీజు దాహం.. చదువు దూరం..

డ్రాపౌట్ విద్యార్థినులకు చిక్కులు

పేర్లను ఆన్‌లైన్ తొలగించడానికి రూ.లక్ష ఇవ్వాలని ప్రైవేటు పాఠశాల యాజమన్యం

నిస్సహాయ స్థితిలో తల్లి వేడుకోలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం ధనదాహంతో ముగ్గురు విద్యార్థినులు చదువుకు దూరమయ్యారు. రూ.లక్ష కడితేనే ధ్రువపత్రాలు ఇస్తామని చెప్పడంతో మరో పాఠశాలలోనైనా చదివించుకునే వీలులేకుండా పోయింది. ఇప్పటికే పీకల్లోతు కుటుంబ, ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న తల్లి ఇప్పుడు తన పిల్లల చదువులు ఎలాగని ఆవేదనకు గురవుతోంది. చిలకలూరిపేట పట్టణం దాసరి కాలనీకి చెందిన మధులతకు కృష్ణా జిల్లా నందిగామకు చెందిన గోరంట్ల నరేంద్రకుమార్‌తో పదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి సింధూరి, సాక్షిత, చైత్ర అనే ముగ్గురు కుమార్తెలున్నారు. వీరిని నందిగామలోని సిద్ధార్థ

▶ 2లో

వేగంగా భూ సేకరణ

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడుతూ గుంటూరు ఛానల్ విస్తరణ పనులకు భూసేకరణకు సంబంధించి ఇటీవలే పబ్లిక్ నోటిఫికేషన్‌ను జారీ చేశారని, 60 రోజుల్లో అభ్యంతరాలు స్వీకరించి ఈ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామని అన్నారు. ఛానల్ విస్తరణను గత టిడిపి ప్రభుత్వ హయాంలోనే కాంట్రాక్టర్‌కు అప్పగించామని, ఇప్పుడు కూడా అదే బడ్జెట్‌తో పనులు చేపట్టాలని అదే కాంట్రాక్టర్లకు సూచించామని అన్నారు. గుంటూరు ఛానల్, నల్లమండ డ్రెయిన్ పనులు కూడా ఉన్నందున, ఈ రెండిటికీ కూడా అంచనాలు వేయించి అవకాశాన్ని బట్టి రాబోయే రాష్ట్ర బడ్జెట్లో మంజూరు చేయించుకునే ప్రయత్నం చేస్తామన్నారు. ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ భూ సేకరణకు సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తామన్నారు. సమీక్షలో డిఆర్ఒ షేక్ ఖాజావలి, ఆర్‌డిఒ కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఫీజు దాహం.. చదువు దూరం..

(మొదటి పేజీ తరువాయి)

హైస్కూలులో చేర్పించారు. 2023 విద్యాసంవత్సరంలో పెద్ద కుమార్తె సింధూరి 7వ తరగతి, రెండోకుమార్తె సాక్షిత 4వ తరగతి, చైత్ర 2వ తరగతిలో చేరారు. అయితే కుటుంబ కలహాల నేపథ్యంలో 2023 డిసెంబర్లో మధులత తన ముగ్గురు కుమార్తెలతో చిలకలూరిపేటలోని పుట్టింటికి చేరడంతో పిల్లల చదువు మధ్యలోనే నిలిచిపోయింది. 2024 విద్యా సంవత్సరంలో మొత్తం పిల్లలు డ్రాపౌట్‌గానే మిగిలారు. కూలి పనులు చేసుకుంటూ పిల్లల్ని పోషించుకుంటున్న మధులత ఈ ఏడాదైనా తన పిల్లల్ని చదివించాలని స్థానిక ఓ ప్రైవేటు పాఠశాలలో సంప్రదించారు. పిల్లల పేర్లు గతంలో చదివిన పాఠశాలలో ఆన్‌లైన్‌లో నమోదై ఉన్నాయని, అక్కడ తొలగిస్తేనే ఇక్కడ చేర్చుకునేందుకు వీలుంటుందని చెప్పారు. దీనికోసం తల్లి నందిగామలోని పాఠశాలకు వెళ్లగా రూ.లక్ష చెల్లిస్తేనే తొలగిస్తామని యాజమాన్యం చెప్పింది. కుటుంబ, ఆర్థిక పరిస్థితులను వివరించి బతిమాలినా కనికరించలేదు. విద్యాశాఖాధికార్లను సంప్రదించినా ఫలితం లేకుండా పోయింది. ఈ విషయంలో అధికారులు కలుగజేసుకుని తన బిడ్డలకు చదువును ప్రసాదించాలని తల్లి వేడుకుంటోంది.

అమెరికా టారిఫ్ పెంపుపై నిరసనలు

(మొదటి పేజీ తరువాయి)

ఉత్పత్తులను దిగుమతి చేసుకోవాలని షరతు విధిస్తుందని, దీని వల్ల మన రైతులు నష్టపోతున్నారని చెప్పారు. దేశంపై సామ్రాజ్యవాద ధోరణితో వ్యహరిస్తున్నప్పటికీ దేశ సార్వభౌమత్వాన్ని అమెరికాకు తాకట్టు పెట్టే విధంగా దేశ ప్రధాని మోడీ సాగిలపడుతున్నాడని విమర్శించారు. మోడీ మౌనం వెనక ఎవరి ప్రయోజనాలు దాగున్నాయని నిలదీశారు. ఇప్పటికైనా కేంద్రం దేశ ప్రయోజనాల రక్షణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నరసరావుపేటలో సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య, పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయులు నాయక్, ఏపూరి గోపాలరావు, వై.రాధాకృష్ణ, నాయకులు షేక్ సిలార్ మసూద్, డి.శివకుమారి, సయ్యద్ రబ్బాని, మిరపకాయలు రాంబాబు, సిపిఐ నాయకులు కె.రాంబాబు, యు.రంగయ్య, సిహెచ్.సత్యనారాయణ, యు.రాము, ప్రజా సంఘాల నాయకులు ఎన్.రామారావు, కృష్ణ, ఏడుకొండలు, టి.ఆంజనేయులు పాల్గొన్నారు. గుంటూరులో సిపిఎం నాయకులు అరుణ, ముత్యాలరావు, మస్తాన్‌వలి, సిపిఐ నగర కార్యదర్శి ఆకిటి అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అధికారులు, ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి - తెనాలి

రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో శనివారం 'నేషనల్ బిల్డర్' పురస్కారంతో పలువురు అధికారులు, ఉపాధ్యాయులను సత్కరించారు. స్థానిక క్లబ్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తహశీల్ధార్‌తోపాటు ఉపాధ్యాయులు శాఖమూరి రాజ్యలక్ష్మి, ఎ.బాలసుబ్రమణ్యం, సిహెచ్ విజయ్ కుమార్, నక్కా జ్యోతి, ఇ.అంబరీషుడు, కె.వెంకట అశోక్ బాబును సత్కరించారు. క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్, ఉపాధ్యక్షులు డాక్టర్ జీవనలత, జి.వెంకటనారాయణ, వి.హరిప్రసాద్, జి.వెంకటరత్నం, కన్నెగంటి మురళి, డి.రవీంద్రనాథ్, పావులూరి రాంబాబు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యమే మరణాలకు కారణం

తురకపాలెంను సందర్శించిన పౌర సంస్థల ప్రతినిధులు



బాధితులను పరామర్శిస్తున్న సంస్థల ప్రతినిధులు

ప్రజాశక్తి - గుంటూరు

తురకపాలెంలో ప్రభుత్వ వైఫల్యం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా పరిశుభ్రమైన నీరు అందకపోవడం, పారిశుద్ధ్యం పడక వేయడం, బెల్టు షాపులు కొనసాగడం లాంటి కారణాలతో గత 3 నెలలుగా 40 మందికి పైగా మరణించారని పౌర సంస్థల ప్రతినిధులు అన్నారు. వారి కుటుంబాలకు రూ.10లక్షల చొప్పున రూపాయల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. శనివారం జనచైతన్య వేదిక, రేట్‌పేయర్స్ అసోసియేషన్, అవగాహన, మానవత, నేస్తం, కోవిడ్ ఫైటర్స్, సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్, మాదిగ ఎడ్యుకేషన్ ట్రస్ట్ తదితర పౌర సంస్థల ప్రతినిధులు తురకపాలెం గ్రామాన్ని సందర్శించారు. పౌరసంస్థల ప్రతినిధులతో కూడిన నిజనిర్ధారణ కమిటీ శనివారం తురకపాలెం మృతుల కుటుంబాలను పరామర్శించి, మరణాలకు గల కారణాలు తెలుసుకొని, దళిత వాడలోని ప్రజలకు అవగాహన కల్పించారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం వెంటనే కులుషిత నీటి సమస్యను పరిష్కరించి, స్వచ్ఛమైన త్రాగునీటిని అందించాలని తురకపాలెంలో పెద్దఎత్తున భూగర్భ జలాలను తరలిస్తూ జరిగే నీటి వ్యాపారాన్ని వెంటనే అరి కట్టాలని, అనధికారికంగా నడుస్తున్న బెల్టు షాపులను శాశ్వతంగా తొలగించాలని, పారిశుద్ధ్య కార్మికులకు ఇస్తున్న రూ.6వేల రూపాయలు వేతనాన్ని రూ.10 వేలకు పెంచి ప్రభుత్వమే నేరుగా చెల్లించాలని కోరారు. తురకపాలెం గ్రామంలో వీధులు, మురుగు కాలువలు శుభ్రం చేయడం, ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించడం లాంటి పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరగకపోవడం వలన పారిశుద్ధ్య సమస్యలు ఉత్పన్నమై పలువురి మరణాలకు దారితీసిందన్నారు. రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఓవర్‌హెడ్ ట్యాంకులను ప్రతినెల శుభ్రపరచక పోవడం వలన నీరు కలుషిత మౌతుందని చెప్పారు. కార్యక్రమంలో విశ్రాంత అడిషనల్ ఎస్.పి. కొణతం వెంకట చలపతిరావు, నేస్తం సహ వ్యవస్థాపకులు, సామాజిక విశ్లేషకులు టి. ధనుంజయ రెడ్డి మాదిగ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ ఏ.వి. పటేల్, అవగాహన నేత రావి వెంకటరత్నం, కోవిడ్ ఫైటర్స్ వ్యవస్థాపకులు అల్లాభక్షు, సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ డాక్టర్ టి.సేవ కుమార్ , మానవత కార్యదర్శి కె..సతీష్ పాల్గొన్నారు.

తాగునీరు, పారిశుధ్యం లోపిస్తే చర్యలు : ఎమ్మెల్యే రామాంజనేయులు



ప్రజాశక్తి-గుంటూరు

తన నియోజకవర్గంలో తాగునీరు, పారిశుద్ధ్యం లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు ఉంటాయని ప్రతిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు హెచ్చరించారు. స్థానిక జెడ్పీ సమావేశ మందిరంలో శనివారం జరిగిన నియోజకవర్గ సమీక్ష సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఏ గ్రామంలో అయినా తాగునీరు ప్రజలకు సక్రమంగా అందాలని, అదేవిధంగా పారిశుద్ధ్యం లోపిస్తే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ప్రజా ప్రతినిధులు అధికారులు సమాజానికి రెండు కళ్ళు వంటివారని, సమన్వయంతో పని చేస్తే సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయన్నారు. ప్రజలకు అందాల్సిన సౌకర్యాలు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. దీనిపై అలసత్వం వహించవద్దని సూచించారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే సంబంధిత శాఖ మంత్రిదష్టికి తీసుకెళ్తానన్నారు. సిఈఓ జ్యోతిబసు మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉన్నా, పెండింగ్ బిల్లులు రాకపోయినా తన దష్టికి తీసుకురావాలని, వెంటనే వాటిని పరిష్కరిస్తామన్నారు. సమావేశంలో తెనాలి డిఎల్‌డిఓ శ్రీదేవి, ఎంఆర్‌ఒలు, ఎంపిడిఒలు, సర్పంచ్‌లు, డిఎల్‌డిఒలు, మెడికల్ ఆఫీసర్లు, ఈఒపిఆర్‌డిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

8 నుండి అండర్ అసెస్మెంట్లపై ప్రత్యేక డ్రైవ్

ప్రజాశక్తి-గుంటూరు

అన్ అసెస్మెంట్, అండర్ అసెస్మెంట్‌కు ఆస్తి పన్ను విధింపు, ఆస్తి పన్ను బకాయిల వసూళ్లపై 8వ తేదీ నుండి ప్రతి రోజూ ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు డిప్యూటీ కమిషనర్లు, రెవెన్యూ అధికారులు, ఇన్స్పెక్టర్లు ఆదేశించారు. శనివారం కమిషనర్ చాంబర్ లో డిప్యూటీ కమిషనర్లు, రెవెన్యూ అధికారులు, ఇన్స్పెక్టర్లతో ప్రత్యేక సమీక్షా సమావేశంను నిర్వహించారు. ఆస్తి, ఖాళీ స్థల పన్ను, నీటి మీటర్ల చార్జీల వసూళ్లలో పురోగతి లేదని అసంతప్తి వ్యక్తం చేసి, సోమవారం నుండి ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. బకాయిల్లో మొదటి 100 డిఫాల్టర్ల దగ్గరకు డిప్యూటీ కమిషనర్లు నేరుగా వెళ్లాలన్నారు. అపార్ట్మెంట్లలో నివాసం ఉంటున్నప్పటికీ పన్ను విధించడం లేదని గుర్తించామని, ఖాళీస్థల పన్నులవసూళ్లలో కూడా పురోగతి ఉండాలన్నారు.

10 నాటికి వీధి దీపాల మరమ్మతులు పూర్తి చేయాలి...

గుంటూరు నగరంలో ఈనెల 10వ తేదీ నాటికి వీధి దీపాల మరమ్మతులు నూరుశాతం పూర్తి చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శనివారం కౌన్సిల్ సమావేశ మందిరంలో ఇంజినీరింగ్ అధికారులు, ఎమినిటి కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. 10వ తేదీ తర్వాత స్తంభాలకు లైట్లు ఉండి వెలగకపోతే ఎమినిటి కార్యదర్శి, ఏఈనే భాధ్యత వహించాలని స్పష్టం చేశారు. వీధి దీపాల మరమత్తు సామగ్రి, లైట్ల కొనుగోలు, ఏఈల వారీగా అందించడం కోసం సెంట్రల్ పాయింట్ ఏర్పాటు చేసి, ప్రత్యేకంగా ఏఈ, డిఈఈ, ఈఈలకు భాధ్యతలు కేటాయించామని, రానున్న 6 నెలలకు అవసరమైన సామగ్రి కొనుగోలు చేసి సిద్దంగా ఉంచాలని ఆదేశించామన్నారు. స్తంభాలు ఉండి లైట్లు లేని వాటికి 20వ తేదీ నాటికి ఏర్పాటు చేయాలన్నారు.

రోడ్డు విస్తరణ ప్రతిపాదనను విరమించుకోవాలని వినతి

ప్రజాశక్తి - మంగళగిరి : తెనాలి రోడ్డు నివాసులు, చేనేత వ్యాపారులు, చిరు వ్యాపారస్తులు శనివారం ఏపీ ఎంఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావుని కలిసి రోడ్డు విస్తరణ ప్రతిపాదనపై తమ అభ్యంతరాలను తెలియజేస్తూ వినతిపత్రం అందజేశారు. వారు వినతిపత్రంలో పేర్కొన్నదానిలో, కోవిడ్ మహమ్మారి, రాజధాని లేకపోవడం, వస్త్ర పరిశ్రమ సంక్షోభం కారణంగా గత దశాబ్ద కాలంగా ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నామని వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పుడిప్పుడే వ్యాపారాలు క్రమంగా పుంజుకుంటున్న తరుణంలో రోడ్డు విస్తరణ చేస్తే వందలాది చిన్న వ్యాపారులు, చేనేత దుకాణదారులు, కార్మికులు తమ జీవనోపాధిని కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే 98 శాతం కంటే ఎక్కువ మంది వ్యాపారులు లిఖితపూర్వకంగా విస్తరణకు వ్యతిరేకంగా తమ అభిప్రాయాన్ని తెలిపారని, ఆలయాలు, మతపరమైన స్థలాలు, ఖబరస్తాన్ దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. అహ్మదాబాద్, జైపూర్, మైసూరు, హైదరాబాద్‌ల మాదిరిగా మంగళగిరి తెనాలి రోడ్డును 'హ్యాండ్‌లూమ్ వాకింగ్ స్ట్రీట్'గా అభివృద్ధి చేయాలని కోరారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యామ్నాయ మార్గాలను కూడా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. సంక్షోభం నుండి బయటపడుతూ ఇప్పుడిప్పుడే అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్న చేనేత పరిశ్రమను ఆదుకోవాలని వారు కోరారు.

కుట్టుపని నేర్చుకుంటే మిషన్

ప్రజాశక్తి - దుగ్గిరాల

స్త్రీ శక్తి పథకంలో కుట్టుపని నేర్చుకుంటున్న మహిళలు క్రమం తప్పకుండా శిక్షణ కేంద్రానికి వచ్చి నేర్చుకోవాలని, వారందరికీ తప్పనిసరిగా కుట్టుమిషన్ అందజేస్తారని ఎంపీపీ షేక్ జబీన్ అన్నారు. కంఠంరాజు కొండూరులో శనివారం కుట్టుపని నేర్పుతున్న శిక్షణ కేంద్రాన్ని పరిశీలించి మహిళల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మిషన్లు తరచుగా మరమ్మత్తులు వస్తున్నాయని రిపేరు చేయించాలని మహిళలు తెలపగా మిషన్లు మొత్తం సర్వీసింగ్ చేస్తామన్నారు. అనంతరం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. యార్డు చైర్మన్ ఉన్నం ఝూన్సీ, టిడిపి మండల అధ్యక్షులు కేశంనేని శ్రీ అనిత, గ్రామ కార్యదర్శి కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

మరో రెండ్రోజులు గేటు మూతే

ప్రజాశక్తి - దుగ్గిరాల

స్థానిక రైల్వే స్టేషన్‌కు దక్షిణ వైపున ఉన్న రైల్వే గేటు మూడవ లైను నిర్మాణం నిమిత్తం ప్రస్తుతం మూసి ఉన్నారు. మరో రెండు రోజులు 7,8 తేదీలలో కూడా గేటు మూసి వేయనున్నట్లు స్టేషన్ సూపరింటెండెంట్ టి.శ్రీనివాసరావు శనివారం తెలిపారు. దుగ్గిరాల నుండి పెనుమూలి వైపు వెళ్లే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గం ద్వారా ప్రయాణించాలని కోరారు.

రైల్వే బ్రిడ్జిపై భారీ వాహనాలకు అనుమతి లేదు

ప్రజాశక్తి - తెనాలి

తెనాలి నారాకోడూరు రోడ్డులో ఉన్న రైల్వే ఫ్లై ఓవర్ మరమ్మతుల కారణంగా ఈ నెల 8వ తేది నుంచి ఆరు టన్నులకు పైబడిన వాహనాలకు అనుమతి లేదని మున్సిపల్ కమిషనర్ (ఎఫ్ ఎ సి) పి శ్రీకాంత్ శనివారం తెలిపారు. మరమ్మతులు పూర్తయ్యేంతవరకు ట్రాఫిక్ ను మళ్ళించాల్సిందిగా సౌత్ సెంట్రల్ రైల్వే అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కోరారని తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

సాంస్కృతిక విభాగం అధ్యక్షులుగా లక్ష్మణ శాస్త్రి

ప్రజాశక్తి - తెనాలి

రంగస్థల నటుడు, దర్శకుడు అద్దేపల్లి లక్ష్మణశాస్త్రిని వైసిపి తెనాలి నియోజకవర్గ సాంస్కృతిక విభాగం అధ్యక్షులుగా మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ నియమించారు. ఈ సందర్భంగా శనివారం వైసిపి కార్యాలయంలో శివకుమార్‌ను ఆయన కలిశారు. పలువురు పార్టీ నాయకులు శివకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. లక్ష్మణ శాస్త్రి మాట్లాడుతూ పార్టీల తనకు తగిన గుర్తింపు లభించిందని చెప్పారు. కార్యక్రమంలో పిట్టు వెంకట కోటేశ్వరరావు, నిమ్మరాజు ప్రసాద్, ఆనందశర్మ, చిలకలపూడి రాజేశ్వరి, నఅత్యగురువు చల్లా యామిని, హేమలత, వాడపల్లి రాజేష్ పాల్గొన్నారు.



కార్యకర్తను పరామర్శిస్తున్న గాదె వెంకటేశ్వర్లు

జనసేన కార్యకర్తకు పరామర్శ

ప్రజాశక్తి - నకరికల్లు

వినాయక నిమజ్జనం ఊరేగింపు సందర్భంగా నకరికల్లు గ్రామం పాతూరులో జనసేన కార్యకర్తపై వైసీపీ కార్యకర్తలు దాడి చేసినట్టు ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర్లు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి నకరికల్లు గ్రామంలోని పాతూరు రంగ బొమ్మ సెంటర్లో జనసేనకు చెందిన వెంకటేష్ ద్విచక్ర వాహనంపై వెళుతుండగా వైసీపీకి చెందిన నలుగురు కార్యకర్తలు దాడి చేసినట్టు తెలిపారు. వెంకటేష్ తలకు గాయం కావడంతో నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బాధితుడిని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర్లు పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఎస్సై సురేష్ కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.



మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తి

రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం

ప్రజాశక్తి - చేబ్రోలు

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి దుర్మరణం చెందాడు. మండలంలోని వడ్లమూడిలోని గరువుపాలెం తెనాలి ప్రధాన రహదారిపై చాణిక్య హైస్కూల్ దగ్గర శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో గుర్తుతెలియని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాలు తెలియాల్సి ఉంది.

పాముకాటుతో మహిళా కూలీ మృతి

ప్రజాశక్తి - బెల్లంకొండ

పాముకాటుతో మహిళ మృతి చెందిన సంఘటన బెల్లంకొండ మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో శనివారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు చంద్రాజుపాలెం గ్రామానికి చెందిన గుంజ లలిత (46) కూలి నిమిత్తమై అదే గ్రామం లోని చిక్కుడు తోటలో కలుపు, కాయలు కోయడానికి వెళ్ళింది. చిక్కుడుకాయలు కోసే సమయంలో పొదల్లో ఉన్న పాము కనురెప్పపాటు సమయంలో కాటు వేయడంతో అక్కడికక్కడే కుప్పకూలి పడి పోయింది. తోటి కూలీలు ఆమెను వెంటనే చంద్రాజు పాలెంలోని ప్రభుత్వ వైద్యశాలకు తీసుకు వెళ్లగా పరిస్థితి విషమంగా ఉందని తెలపడంతో సత్తెనపల్లి ప్రభుత్వం వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు. సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు చేరుకునే లోపే ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. లలిత మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



గుంజ లలిత

డాక్టర్ వేమూరి ప్రసన్న కుమార్‌కు ఐఆర్ సిఎడి సర్టిఫికెట్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలం అన్నవరం గ్రామానికి చెందిన డాక్టర్ వేమూరి ప్రసన్న కుమార్ బారియాట్రిక్ సర్జరీలో సిఆర్ సిఎడి సర్టిఫికెట్ పొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం తాను నరసరావుపేట పట్టణంలోని డాక్టర్ వరబాబు హాస్పిటల్‌లో బసవన్న గ్యాస్ట్రో, లివర్ ఇనిస్టిట్యూట్ నిర్వహిస్తున్నానని అన్నారు. ఐఆర్ సిఎడి లో ప్రసిద్ధ బారియాట్రిక్ సర్జరీ నిపుణులు డాక్టర్ మోహిత్ భండారి పర్యవేక్షణలో బారియాట్రిక్ సర్జరీలో ప్రత్యేక శిక్షణ పొందానని అన్నారు. ఈ విధంగా బారియాట్రిక్ సర్జరీ శిక్షణ పొందడం వలన దాని సూక్ష్మతలు, ఆచరణలో ఉపయోగపడే పద్ధతులు గురించి నేర్చుకున్నానన్నారు. ఇది తన వైద్య ప్రయాణంలో ముఖ్యమైన మైలురాయని తెలిపారు. ఈ శిక్షణతో నరసరావుపేట, పరిసర ప్రాంతాలలో ఆధునిక బారియాట్రిక్ చికిత్సలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ సందర్భంగా బారియాట్రిక్ సర్జరీ సర్టిఫికెట్ పొందిన డాక్టర్ వేమూరి ప్రసన్న కుమార్‌ను తండ్రి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు అభినందించారు. పల్నాడు ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు.



సర్టిఫికెట్ అందుకుంటున్న డాక్టర్ ప్రసన్నకుమార్

తుంగభద్ర డ్రెయిన్‌లో మృతదేహం

ప్రజాశక్తి - పొన్నూరు

గుర్తు తెలియని పురుషుని మృతదేహం నిడుబ్రోలు తుంగ భద్ర కాలువలో కొట్టుకు వచ్చింది. సదరు మృత దేహం గురించి పత్రికా పేపర్‌లో ప్రకటన ఇవ్వగా వ్యక్తికి సంబంధించిన వారు శనివారం పొన్నూరు టౌన్ పోలీస్ స్టేషన్‌కి వచ్చి సిఐ ఎల్ వీరా నాయక్‌తో మాట్లాడారు. సిఐ పొన్నూరు గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకుని వెళ్లి మార్చురీ రూమ్‌లో ఉన్న వ్యక్తిని చూపించగా చనిపోయే వ్యక్తిని వారు గుర్తుపట్టినారు. మృతుడు కొలిసి శివ, రైతు మార్కెట్, రైల్వే స్టేషన్ రోడ్డు, నిడుబ్రోలు, పొన్నూరు టౌన్‌కి చెందినవాడు. శివ రెండు రోజుల కిందట ఇంటి నుండి వెళ్లి పోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అప్పటి నుండి మృతుడి కోసం వెతుకుతున్నామనీ, పత్రికా పేపర్ లో మృతుడి ఫోటోను చూసి గుర్తుపట్టి పోలీస్ స్టేషన్‌కి వచ్చామన్నారు. పట్టణ పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



కొలిసి శివ మృతదేహం

సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని 15 గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స తీసుకున్న 33 మంది సభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా రూ.24 లక్షల 4వేల 239లను పంపిణీ చేసిన పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏటుకూరి బ్రహ్మయ్య, అర్తిమల్ల రమేష్, బెల్లంకొండ రాం గోపా ల్రావు, భాష్యం ఆంజనేయులు, మద్దినేని సత్యం, మాదినేని సుబ్బయ్య, వడ్ల మూడి అప్పారావు, గల్లా బాబురావు, మక్కెనసాగరు, ఎస్.కె అజిముల్లా, ఎస్ కే దిలీప్, ఎస్. కృష్ణకుమారి, జి.లీలావతి, పుష్పలత, ఎస్.గోపి, పి.పూర్ణచంద్రరావు, బండి అప్పారావు మరియు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కుల్ని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు శనివారం తన నివాసంలో లబ్ధిదారులకు అందచేశారు. 45 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.24.76లక్షల విలువైన చెక్కుల్ని ప్రత్తిపాటి స్వయంగా అనారోగ్య బాధితులకు, వారి కుటుంబసభ్యులకు అందించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, రూరల్ మండలం అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమలా రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు తుపాకుల అప్పారావు, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ హోదాలలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

దసరా ఉత్సవాల కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి - అమరావతి

శ్రీ బాల చామంతికా సమేత శ్రీ అమరేశ్వర స్వామి వారి దేవస్థానం ఈనెల 22 నుంచి జరిగే దసరా ఉత్సవాలను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కోరారు. శనివారం గుంటూరు క్యాంపు కార్యాలయంలో దసరా నవరాత్రి ఉత్సవాల కరపత్రాలను ఆలయ అధికారులు, నరుకుల్లపాడు పీఏసీఎస్ అధ్యక్షులు భాష్యం జగదీష్ తో కలసి ఆవిష్కరించారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-ఈపూరు

ఈపూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఈపూరు, బొల్లాపల్లి మండలంలోని ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్త, సహాయకుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సిడిపిఓ ఈ వాణి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. రిజర్వేషన్ల ప్రాతిపదికన ఈ పోస్టుల భర్తీ జరుగుతుందన్నారు. ఈపూరు మండలం లోని కొచ్చర్ల గ్రామం ఎస్సీ అంగన్వాడి కేంద్రం లో అంగన్వాడీ కార్యకర్త పోస్టు ఎస్సి (గ్రూప్- 2), బొల్లాపల్లి మండలంలోని వెల్లటూరు గ్రామంలో బీసీ-2 అంగన్వాడి కేంద్రం బిసి.బి రిజర్వేషన్‌కు కేటాయించారు. అంగన్వాడి సహాయకురాలు పోస్టులకు ఈపూరు మండలంలోని కొచ్చర్ల గ్రామంలో కొచ్చర్ల బిసి అంగన్వాడి కేంద్రానికి జనరల్, అంగలూరు గ్రామంలోని అంగలూరు మెయిన్ కేంద్రానికి జనరల్, వని కుంట గ్రామంలోని వనికుంట బీసీ అంగన్వాడి కేంద్రానికి బిసి.డి రిజర్వేషన్‌ను కేటాయించారు. దరఖాస్తు చేసే అభ్యర్థులు స్థానిక వివాహిత మహిళలు, పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. అర్హులైన అభ్యర్థులు సంబంధిత ధ్రువ పత్రాలతో ఈనెల 8 నుండి 20వ తేదీ లోపు ఈపూరు ఐసిడిఎస్ కార్యాలయంలో దరఖా స్తులు అందించాలన్నారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

అంగన్వాడి టీచర్ ఆయా పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని మండలంలోని తాళ్లూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ఎస్ వెంకటరమణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలిపారు. మునుగోడు 2, మున గోడు మూడు, మునుగోడు 2, మన్నె సుల్తాన్ పాలెం గ్రామాల్లో అంగన్వాడీ టీచర్ల పోస్టులకు దర ఖాస్తు చేసుకోవచ్చన్నారు. అత్తలూరు నాలుగు, ఏఎన్వి పాలెం, చావపాడు, మును గోడు 2, నిండుజర్ల, కొత్తపల్లి రెండు, మాచాయి పాలెం 3, వన్నాయ పాలెం 2, పీసపాడు3, గాదెవారి పాలెం, బుచ్చయ్యపాలెం, హుస్సే నగరం 1, హుస్సేన్ నగర్ 2, పాటిబండ్ల రెండు, అబ్బ రాజుపాలెం, బలుసుపాడు ఒకటి సెంటర్లలో అంగన్వాడీ ఆయా పోస్టులకు ఈనెల 20వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

సూర్య ఘర్ బిగింపు ప్రక్రియను పూర్తి చేయండి : ఎంపి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లాలో పీఎం సూర్యఘర్ ద్వారా నమోదు చేసుకున్న 90 వేల కుటుంబాలకు నెల రోజులలోగా సౌర పలకల బిగింపు ప్రక్రియ పూర్తి చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఎంపి లావు శ్రీకష్ణదేవరాయలు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో విద్యుత్ శాఖ అధికారులు, వెండర్స్ తో పీఎం సూర్యఘర్ పథకంపై ఎంపీ లావు శ్రీకష్ణ దేవరాయలు, కలెక్టర్ పి.అరుణ్ బాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపి మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ చేసుకున్న ఇళ్లకు వెండార్ల ఎంపిక వెంటనే పూర్తి చేయాలని గ్రామానికి వంద కుటుంబాలు లక్ష్యం చేసుకుని, ఒక్కో గ్రామాన్ని ఒక్కో వెండర్‌కు అప్పగించడం ద్వారా పనులు పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ పి.అరుణ్ బాబు మాట్లాడుతూ సూర్యఘర్ పథకానికి బ్యాంకు రుణం కోరే ప్రజలకు సిబిల్ స్కోరుతో సంబంధం లేకుండా రుణాలివ్వాలన్నారు. సరైన రిజిస్ట్రేషన్లు లేని ఇళ్లకు ఇంటి పన్ను రసీదు ఆధారంగా రుణం మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో డిసిఆర్‌బి ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, విద్యుత్ శాఖ అధికారి డాక్టర్ పి.విజయ్ కుమార్, వెండార్లు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ, కలెక్టర్

ఇక్కత్ హస్తకళల అభివృద్ధికి ప్రోత్సాహం

హస్తకళా అసిస్టెంట్ డైరెక్టర్ అపర్ణ లక్ష్మీ

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ఇక్కత్ హస్తకళల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని విజయవాడ హస్తకళా సేవ కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ అపర్ణ లక్ష్మి అన్నారు. శనివారం విజయపురిసౌత్‌లో డెవలప్‌మెంట్ కమిషనర్ హ్యాండీక్రాఫ్ట్స్ సహకారంతో అపిట్కో ఆధ్వర్యంలో హస్త కళాకారులకు సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అపర్ణ లక్ష్మీ మాట్లాడుతూ హస్తకళా కారులు తమ నైపుణ్యాలను మెరుగు పరచుకోవలన్నారు. హస్తకళాకారుల అభివృద్ధికి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో హస్త కళా సేవా కేంద్రం విజయవాడ పీడీ సుధీర్ కుమార్,రిసోర్స్ పర్సన్ సుహీత,హస్తకళా కారులు పాల్గొన్నారు.




సెమినార్‌లో మాట్లాడుతున్న అపర్ణ లక్ష్మీ

రాజ్యలక్ష్మికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

ప్రజాశక్తి - నాదెండ్ల

కనపర్రు ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయురాలు వై.రాజ్యలక్ష్మి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందు కున్నారు.1998లో ఉపాధ్యాయ వృత్తిలో చేరి నరసరావు పేట 2009 సత్తెనపల్లి 2017 కనపర్రు పాఠశాలలో ఉపా ధ్యాయురాలుగా చేరి అత్యుత్తమ ఫలితాలను సాధించారు. పాఠశాలలో చేరిన సమయంలో 23 మంది విద్యార్థులు ఉండేవారనీ, నేడు 67 మందితో పాఠశాలలను ఎంతో అభి వృద్ధి పరిచామని ఆమె తెలిపారు. నాణ్యమైన విద్యను అందించి విద్యార్థులను మెరుగ్గా తీర్చిదిద్దారు. తన జీతంలో 10 శాతం పాఠశాల అభివృద్ధి కోసం ఖర్చు చేస్తున్నానని ఆమె తెలిపారు అంకిత భావంతో పనిచేస్తే పాఠశాలలను ఎంతో అభివృద్ధి చేయవచ్చునీ, ఉపాధ్యాయ వృత్తి గౌరవ ప్రదమైనదని తెలిపారు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భం తగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లోకేష్ నుంచి ఈ అవార్డును అందు కోవటం సంతోషంగా ఉందని తెలిపారు.


అవార్డు, ప్రశంసాపత్రం అందుకుంటున్న రాజ్యలక్ష్మి

రాష్ట్ర స్థాయి చెస్ పోటీల్లో కె-రిడ్జ్ విద్యార్థుల ప్రతిభ



చెస్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆగస్టు 31న చిత్తూరు జిల్లాలో నిర్వహించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఓపెన్ చెస్ టోర్నమెంట్‌లో తమ విద్యార్థులు ప్రతిభ చాటారని కె-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం నాతాని మాట్లాడుతూ తమ విద్యార్థులు ఎస్.శశాంక్-5, సిహెచ్ వెంకట సంజయ్-4, జి.సందీప్-4, ఇ.వివేక్ రెడ్డి-3.5, టి.శశాంక్-3, పి.తేజా-4, జి.సుజిత్ తేజా-3 పాయింట్లు సాధించారన్నారు. నరసరావుపేట మండలం జొన్నలగడ్డ గ్రామ పరిధిలోని స్కూల్‌లో ఏర్పాటు చేసిన అభినందన సభలో చెస్‌లో ప్రతిభ చాటిన నాతాని ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు విద్యతో పాటు అన్ని రకాల క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నా మన్నారు. ప్రిన్సిపాల్ జి. బర్నబాస్, కోట బాపూజీ, చెస్ కోచ్ కోటేశ్వరరావు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులను అభినందించిన వారిలో ఉన్నారు.

బస్సులను కండిషన్లో ఉంచండి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన స్త్రీ శక్తి పథకాన్ని విజయవంతం చేసేందుకు అందరూ కృషి చేయాలని ఏపీ ఎస్ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ.అప్పలరాజు సిబ్బందికి విజ్ఞప్తి చేశారు. సత్తెనపల్లి ఆర్టీసీ డిపోను నెల్లూరు జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి నాగేంద్ర ప్రసాద్ తో కలిసి శనివారం తనిఖీ చేశారు. గ్యారేజ్‌ను పరిశీలించారు. గ్యారేజీలో స్పేర్ పార్ట్స్ కొరత ఉందని గ్యారేజ్ సిబ్బంది వారికి వివరించారు. స్పేర్ పార్ట్స్‌కు సంబంధించి ప్రతిపాదనలు పంపించాలని డిపో మేనేజర్ కుమార్‌ను ఆదేశించారు. ఆర్టీసీ బస్సులు కండిషన్లో ఉంచాలని గ్యారేజీ సిబ్బందికి సూచించారు. ఆర్టీసీ డిపోలో మరుగుదొడ్లు పనిచేయకపోవటం గమనించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు డిపో మేనేజర్‌కుమార్‌ను వివరాలు అడిగారు. మరమ్మతులు చేయిస్తున్నామని కాంట్రాక్టర్ ఆలస్యం చేస్తున్నారని తెలిపారు. ఆర్టీసీ డిపో పరిసరాలను పరిశీలించారు. గ్యారేజీలో మొక్కలు నాటారు. ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వారి సమస్యలను డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. టిక్కెట్ మిషన్లో సమస్యలు తలెత్తుతున్నాయని వాటిని సరి చేయాలని అదనపు బస్సులు, సిబ్బందిని నియమించాలని కోరారు. పల్నాడు జిల్లా పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ టి.అజిత కుమారి డిపో మేనేజర్ విజయ్‌కుమార్ ఎంప్లాయిస్ యూనియన్ డిపో కమిటీ అధ్యక్షులు ఎన్ బి కె సాహెబ్, కోశాధికారి జవహర్ కార్యదర్శి బి.ఎలమంద, రీజినల్ నాయకులు వెంకటప్పయ్య రమణారెడ్డి పాల్గొన్నారు.


ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశీలిస్తున్న అప్పలరాజు


ముఖ్యంత్రి, మంత్రి లోకేష్ నుంచి అవార్డు అందుకుంటున్న లక్ష్మీదేవి

పగడాల లక్ష్మీదేవికి పురస్కారం

ప్రజాశక్తి - దుర్గి

మండల కేంద్రమైన దుర్గి ప్రభుత్వ జూనియర్ కళాశాల కామర్స్ అధ్యాపకురాలు పగడాల లక్ష్మీదేవి రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపకురాలి అవార్డు అందుకున్నారు. విజయవాడ లోని ఏ కన్వెన్షన్ హాలులో జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. అవార్డు కింద రాష్ట్ర ప్రభుత్వంచే ప్రశంసాపత్రం, శాలువ, జ్ఞాపిక, రూ.20వేలు అందజేశారు. లక్ష్మీదేవిని కళాశాల ప్రిన్సిపాల్ కె.వేణు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.


ఎరువుల కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏడిఏ

రైతులకు కనీస సౌకర్యాలు : ఎడిఎ

ప్రజాశక్తి-ముప్పాళ్ల

ఎరువుల కోసం వచ్చే రైతులకు నీడ కొరకు టెంట్, కూర్చోవడానికి కుర్చీలు, తాగునీరు ఏర్పాటు చేయాలని ముప్పాళ్ల జిడిసిఎంఎస్ ఎరువుల కేంద్రం సిబ్బందిని సత్తైనపల్లి సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి.రవిబాబు ఆదేశించారు. ముప్పాళ్లలోని జిడిసిఎంఎస్ ఎరువుల కేంద్రాన్ని శనివారం ఆయన సందర్శించారు. జిడిసిఎంఎస్ ఎరువుల కేంద్రానికి 440 బస్తాల యూరియా రావడం జరిగిందనీ, ఒక్కో రైతుకు రెండు బస్తాలు చొప్పున 220 మంది రైతులకు యూరియా పంపిణీ చేశారన్నారు. ఎరువులు పంపిణీ చేసే క్రమంలో మండలంలోని అన్ని గ్రామాల రైతులందరూ జిడిసిఎంఎస్ కేంద్రం వద్ద ఒకేసారి గుమికూడటం వలన తగినంత స్థలం లేక రైతులు ప్రధాన రహదారి పక్కన నిలబడుతున్నారనీ, రైతులు ఇబ్బందులు పడకుండా కనీస సౌకర్యాలు కల్పించాలనీ జిడిసిఎంఎస్ సిబ్బందిని ఆదేశించామన్నారు. జిడిసిఎంఎస్ కేంద్రం ద్వారా ఇప్పటి వరకు 171 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశామనీ, రైతులు ఆందోళన చెందకుండా మీ పంటలకు అవసరమైన మేరకు మాత్రమే ఎరువులు కొనుగోలు చేయాలని తెలియజేశారు. ఆయన వెంట మండల తహశీల్దార్ కె.నగేష్,మండల వ్యవసాయాధికారి యస్.శ్రీధర్ రెడ్డి, ఎస్ఐ సోమేశ్వరరావు ఉన్నారు.


రైతు సేవా కేంద్రానికి చేరిన యూరియా

రైతుసేవా కేంద్రాల ద్వారా యూరియా పంపిణీ

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలో ముస్సాపురం రైతు సేవా కేంద్రానికి 19.8 టన్నులు, లగడపాడు రైతు సేవా కేంద్రానికి 19.8 టన్నులు యూరియా పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి కష్ణయ్య శనివారం తెలిపారు. సంబంధిత గ్రామ పరిధిలోని రైతులు పట్టాదారు పాసుబుక్ కాపీ, ఆధార్, ఆధార్‌కు అనుసంధానం అయిన మొబైల్ నంబర్ తో గ్రామ రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలన్నారు. యూరియా కోసం రైతులు ఆందోళన పడవలసిన పనిలేదన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఆటో కార్మికులు

జీవనోపాధి కోసం ఆటో కార్మికుల ర్యాలీ

ప్రజాశక్తి - అమరావతి

స్త్రీ శక్తి ఉచిత బస్సు లక్షలాదిమంది ఆటో కార్మికులకు జీవ నోపాధి పోయిందని మండల సిఐటియు కార్యదర్శి బి సూరిబాబు అన్నారు. శనివారం అమరావతి మండల ఆటో కార్మికుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. సూరి బాబు మాట్లాడుతూ చదుకున్న యువత ఉద్యోగాలు లేక బ్యాం కులు, ఫైనాన్స్‌ల ద్వారా ఆటోలు తీసుకొని కుటుంబ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం వస్తే ప్రతి కార్మికుడికి రూ.15వేలు ఇస్తామని వాగ్దానం చేసి 13 నెలలుగా వస్తున్నా ఆ విషయమే పట్టించుకోలేదని చెప్పారు. ఆటో కార్మి కులు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంవత్సరానికి ప్రతి కార్మి కుడికి రూ.25 వేలు ఇవ్వాలనీ, 21 జీవోన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ దానేలుకి వినతి పత్రం ఇచ్చారు. తహశీల్దార్ కార్మికుల సమస్యలను కలెక్టర్ దష్టికి తీసుకెళ్తానని తెలిపారు. కోటి రవి కోటిలింగం ఎన్.సుధా కర్ ఏ.కోటేశ్వరరావు, ఏ.గోపి షేక్ ఫరీద్ ప్రసాదు, టాటా మ్యాజిక్ నాయకులు షేక్ బుడే వేదాంతం ప్రజా సంఘ నాయ కులు ఎన్.వెంకటేశ్వరరాజు ఎసిటి మహదేవన్ వలి పాల్గొన్నారు.


ఎరువుల పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి

పాకాలపాడు సొసైటీకి 440 బస్తాల యూరియా

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తనపల్లి మండలంలోని పాకాలపాడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘానికి శనివారం 440 యూరియా బస్తాలు వచ్చినట్లు మండల వ్యవసాయ అధికారి బి సుబ్బారెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగుచేసిన పంటలకు అవసరమైన మేరకు ఎరువులు కొనుగోలు చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. రైతులు ఆందోళన చెందవద్దని. రైతు సోదరులందరికీ కావలసిన ఎరువులు జీడిఎంసీ సొసైటీలు రైతు సేవా కేంద్రాల ద్వారా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. సొసైటీలో ఎరువులు బస్తాలను పరిశీలించారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి అన్నదాసు సాయిబాబు పాల్గొన్నారు.

మెప్మా సిబ్బంది, ఆర్పీల పనితీరుపై సమీక్ష

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక మునిసిపల్ కౌన్సిల్ హాల్‌లో శనివారం మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్‌తో వివిధ ప్రభుత్వ పథకాల గురించి అవగహన, మెప్మా సిబ్బంది, ఆర్‌పిల పని తీరుపై సమీక్ష సమావేశం ఛైర్మన్ రఫాని అధ్యక్షతన నిర్వహించారు. సమావేషంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని టిడ్కో, ఎస్‌హెచ్‌జి మహిళలకు స్వయం ఉపాధి యూనిట్స్‌లో రుణాలు మంజూరు చేసి వారి ఆర్థిక అభివృద్ధికి చేయూత నివ్వాలన్నారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ 3 కిలో విద్యుత్ వాట్స్ కలిగిన ఇంటి లబ్ధిదారులు అందరు ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకంకింద సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం వారు ఇచ్చే సబ్సిడీని పొందాలన్నారు. మెప్మా సీఎంఎం ఎండి అరిఫా సుల్తానా, కమ్యూనిటీ ఆర్గనైజర్స్ పాల్గొన్నారు.

టారిఫ్‌లను నిలుపుదల చేయాలి

అమెరికా చర్యలపై వామపక్షాల ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా వ్యాప్తంగా నిరసనలు





ప్రజాశక్తి - గుంటూరు జిల్లా విలేకర్లు

నిరంకుశంగా వ్యవహరిస్తూ, భారత్‌పై విధించిన 50 శాతం టారిఫ్‌లను నిలుపుదల చేయాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ డిమాండ్ చేశారు. ఈ మేరకు బోసుబొమ్మ సెంటర్, కుంచనపల్లిలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నాయకులు గ్రామంలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి నేతాజీ మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంపు నిరంకుశంగా వ్యవహరిస్తూ ప్రతీకార చర్యగా భారత్‌పై సుంకాల పేరుతో టారిఫ్ విధించడం అన్యాయం అన్నారు. ఇప్పటికే ట్రంపు తీసుకున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ అమెరికాలో వైట్ హౌస్ వద్ద అమెరికా పౌరులు సైతం పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతున్న ట్రంప్ నిరంకుశంగా వ్యవహరించటం తగదన్నారు. భారతదేశ ప్రధాని మోడీ అమెరికా అధ్యక్షుడికి దాసోహం అయ్యేవిధంగా నిర్ణయాలు తీసుకోవటం అన్యాయం అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు దొంతు రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సామ్రాజ్యవాద దేశం అమెరికా ఆక్షలకుతలొగ్గి, మోడీతో పాటు కూటమి ప్రభుత్వం వంత పాడటం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కుంచనపల్లి గ్రామ శాఖ కార్యదర్శి అమ్మిశెట్టి రంగారావు, సిపిఎం మండల నాయకులు నాగ పోగు విజయరాజు, బత్తుల సంసోన్, నాయకులు అమ్మిశెట్టి రామారావు, అమిశెట్టి సుబ్బారావు, సిపిఎం తాడేపల్లి పట్టణ నాయకులు దొంతి రెడ్డి విజయభాస్కరరెడ్డి, వై. బర్నబాస్, సింగంశెట్టి రవి కిషోర్, బడ్డు మోహన్రావు, అమ్మిశెట్టి రామారావు, నాయకులు బూరగ వెంకటేశ్వర్లు, కంచర్ల కాశయ్య వేముల దుర్గారావు, డి.వి.భాస్కర్‌రెడ్డి, విజయ బాబు, కె.మేరీ, ఎస్.కె బాషా, బి.రామారావు, ఎం నాగమల్లేశ్వర రావు, ముసునూరు సుహాస్, ఎం.డాంగే, టి.వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం రాజధాని డివిజన్ నాయకులు వల్లభాపురం వెంకటేశ్వరరావు అధ్యక్షతన అమెరికా బెదిరింపులకు వ్యతిరేకంగా జరిగిన నిరసన కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. భాస్కరయ్య, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యు లు ఎం.రవి, ప్రజాశక్తి బాధ్యులు ఓలేటి శాంతి శ్రీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్, ఇమ్మానియేల్ రాజు, కె.రామకృష్ణ, కె.జగదీశ్వర్ రెడ్డి, ఆర్.వి.రాఘవయ్య, యు.పార్థసారథి, ఎం.సాంబశివరావు, కె.శేషయ్య, టి.శివయ్య, ఓలేటి శ్రీనివాస్, రమేష్, తిరుపాల్ రెడ్డి, కుమార్, మస్తాన్‌రావు, చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు. నులకపేట రామయ్య కాలనీలో సిపిఎం జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వేముల దుర్గారావు, ఎస్ కే జానీ, ఇక్బాల్, తమ్మిశెట్టి వేణు, వేముల రమణ, బి ఏషియా, సైదా, వెంకన్న, పాల్గొన్నారు. పెదకాకాని సుందరయ్య కాలనీలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భ ంగా సిపిఎం పెద్దకాకాని మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి బి.బాబురావు, బి.సాంబయ్య, ఆర్.వెంకటరమణ, ఏ.నాగేశ్వ రావు. షేక్.మరింబి, సీతారా వమ్మ, మస్తా నమ్మ తదితరులు పాల్గొన్నారు. తుళ్లూరు లైబ్రరీ సెంటర్‌లో సిపిఎం, సిపిఐ నాయకులు నిరసన తెలిపారు. జిల్లా నాయకులు ఎం.రవి, సిపిఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శంకరరావు మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ నాయకులు పేరం బాబురావు,కుంభా ఆంజనేయులు, షేక్ జాని, పాబత్తుల వెంకటేశ్వరరావు, బెజ్జం గెరటయ్య, సిపిఐ నాయకులు కాబోతు ఈశ్వరరావు, గుర్రంకొండ సత్యానందం, తోకల అనురాధ, కంభంపాటి దేవుని దయ, బెజవాడ యాకోబు, మరియ బాబు తదితరులు పాల్గొన్నారు. పొన్నూరు ఐలాండ్ సెంటర్లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, పట్టణ సిపిఐ కార్యదర్శి ఆరేటి రామారావులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో,షేక్ గౌస్ దేవరకొండ శ్రీనివాసు నాగరాజు సాంబయ్య బాబురావు బుచ్చిబాబు సుబ్బయ్య ముక్కాల రాజు శంకర్రావు తదితరులు పాల్గొన్నారు. మంగళగిరి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్, నేతలు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి, సిపిఎం పట్టణ కార్యదర్శి వివి జవహర్‌లాల్, సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పి బాలకృష్ణ, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాలాజీ, సిపిఎం నాయకులు ఎం నాగేశ్వరావు, ఎస్ గణేష్, జె.శివ భవన్నారాయణ, కె.వెంకటేశ్వర్లు, సిపిఐ, సిపిఐ ఎంఎల్ నాయకులు పాల్గొన్నారు. ఫిరంగిపురం మండలం పొనుగుపాడు గ్రామంలో ట్రంప్ విధిస్తున్న సుంకాలను వ్యతిరేకించాలని, దేశ ప్రయోజనాలు కాపాడేందుకు, సార్వభౌమత్వం పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విడనాడాలని కోరుతూ నిరసన కార్యక్రమం ఈ కార్యక్రమంలో. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, కె.కోటేశ్వరరావు, జి.వెంకటేశ్వరరావు, జి.కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, ప్రసాద్ వెంకటరత్నం కోటి, పి.మోహన్‌రావు, సిహెచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. తాడికొండలో వామపక్ష పార్టీలు సిపిఎం, సిపిఐలు శనివారం బస్టాండ్ సెంటర్లో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు కంచుమాటి అజయ్ కుమార్ మాట్లాడుతూ ఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశాలను అమెరికా అధ్యక్షుడు ట్రంపు తన చెప్పు చేతుల్లో పెట్టుకునేందుకు కంకణం కట్టుకున్నారని మండిపడ్డారు. ట్రంప్ కు వ్యతిరేకంగా నినాదాలు చేసారు కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చింతల భాస్కరరావు, నాయకులు సత్యనారాయణ, బొప్పూడి ఆమోస్, ,ప్రసాదరావు, రాజు, సుభాని పాల్గొన్నారు. పెదనందిపాడు పాత బస్టాండ్ సెంటర్లో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు, సభ్యులు జంపని రామారావు ముద్దన వెంకటేశ్వర్లు, నల్లమోతు రాజేంద్ర, కాపు వెంకట సుబ్బారావు, పసుపులేటి శేషగిరిరావు, అన్నలదాసు ఆశీర్వాదం, పి భువనేశ్వరి, మర్రి లక్ష్మి, ఆటో కార్మికులు కట్టా విజయ వర్మ, రత్నం, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



















సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్

యూరియా కొరత లేదు

మార్కెట్ యార్డు చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ పరిధిలో యూరియా లేదని, కొరత ఉందన్న వార్తలు పూర్తిగా అసత్యమని, రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనడం లేదని, రైతులకు ఇబ్బందులు లేకుండా సరఫరా చేస్తున్నామని మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ స్పష్టం చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. ఆర్బీకేలు, సొసైటీల, ద్వారా నియోజకవర్గంలోని రైతులందరికీ సరఫరా చేస్తారని, ఇతర నియోజకవర్గాల వారికి కూడా వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో యూరియా సరఫరా చేయడం జరిగిందని జవ్వాది తెలిపారు. మార్కెట్ యార్డ్ అధికారులు, సిబ్బంది ఎరువుల పంపిణీని సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, ఏడిఏ టి.శ్రీనివాసరావు ఏవో శైలజ, చైర్మన్ తెలిపారు.

నేడు జెవివి జిల్లా మహాసభ

ప్రజాశక్తి - మంగళగిరి

జన విజ్ఞాన వేదిక గుంటూరు జిల్లా 18వ మహాసభ మంగళగిరి పట్టణంలోని ఎస్.ఎల్.ఎం. చైతన్య హైస్కూల్లో ఆదివారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని నిర్వాహకులు శనివారం తెలిపారు. సభలో మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కె.వి.ఎస్.సాయిప్రసాద్, రాష్ట్ర జూనియర్ కళాశాలల యాజమాన్యం సంఘం అధ్యక్షులు వివి ప్రసాద్, జెవివి రాష్ట్ర కార్యదర్శి డి.బుజ్జిబాబు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు యు.రాజశేఖర్, చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్.బాలకృష్ణ, పాల్గొంటారని తెలిపారు.



నగేష్‌బాబుకు అవార్డు అందజేస్తున్న సిఎం చంద్రబాబునాయుడు

నగేష్‌బాబుకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

ప్రజాశక్తి - గుంటూరు

పొన్నూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజి, మెకానికల్ విభాగం అధ్యాపకులు వేముల నగేష్‌బాబు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. విజయవాడలో శుక్రవారం జరిగిన ఉపాధ్యాయ దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. నగేష్‌బాబు ఆరేళ్ళుగా నల్లపాడు ఎంబిటిఎస్‌లో పనిచేసి, ఇటీవల పొన్నూరు కాలేజికి బదిలీపై వెళ్లారు. పాలీసెట్ కౌన్సెలింగ్ సమయంలో సిస్టమ్ అడ్మిన్‌గా సేవలు అందించారు. ఇటీవల జరిగిన టెక్‌ఫెస్ట్‌లో పాఠశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గనే విధంగా కృషి చేశారు. ఎన్‌పిటిఎల్ ద్వారా 10 సర్టిఫికెట్లు సాధించారు. కాలేజి అభివృద్ధికి రెమిడియల్ క్లాసులు నిర్వహించటంతో పాటు, విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధికి కాలేజి సమయం ముగిసిన తర్వాత కూడా ప్రత్యేకంగా తరగతులు నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవటం పట్ల కాలేజి ప్రిన్సిపాల్ ప్రసన్నరాణి, తోటి అధ్యాపకులు అభినందించారు.

పోరాటాలతో సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి - గుంటూరు

పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని, ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు వై.రమణ అన్నారు. శనివారం యూనియన్ గుంటూరు ప్రాజెక్టు మహాసభ ప్రధాన కార్యదర్శి టి.రాధ అధ్యక్షతన బ్రాడీపేటలోని సిఐటియు నగర కార్యాలయంలో నిర్వహించారు. రమణ మాట్లాడుతూ గతంలో 42 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని, అప్పుడు ప్రతిపక్షంల ఉన్న టిడిపి నాయకులు సమ్మె శిబిరాల వద్దకు వచ్చి టిడిపి అధికారంలోకి వస్తే న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారం చేపట్టి ఏడాదిన్నర కావస్తున్నా జీతాలు పెంచలేదన్నారు. సంక్షేమ పథకాలు ఇవ్వట్లేదన్నారు. హక్కుల కోసం అంగన్‌వాడీలు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. నగర గౌరవాధ్యక్షులు కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనెల 11న గుంటూరులో జరిగే జిల్లా మహాసభలను, సెప్టెంబర్ చివరి వారంలో ఒంగోలులో జరిగే రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు మాట్లాడారు. అనంతరం యూనియన్ గుంటూరు ప్రాజెక్టు నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా కె.శ్రీనివాసరావు, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పద్మావతి, అస్మత్ తారా, ఉపాధ్యక్షులుగా భాగ్యరేఖ, నాగేశ్వరి, సహాయ కార్యదర్శులుగా జె.రమ, శివలీల, రోజమ్మ, కోశాధికారిగా టి.రాధా, మరో ఆరు గురితో నూతన కమిటీని ఎన్నుకున్నారు.



మాట్లాడుతున్న రమణ


కమిటీ సభ్యులతో ప్రమాణం చేయిస్తున్న ఎమ్మెల్యే

దేవాలయాల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలోని మెయిన్ బజార్‌లోని సీతారామస్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ సీతారామస్వామి దేవస్థానం అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించాననీ, తాను తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పుడు, అప్పటి చంద్రబాబుతో మాట్లాడి రూ.45 లక్షల నిధులు సమకూర్చడం జరిగిందన్నారు. ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తిరుమల క్షేత్రాన్ని కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేసిందన్నారు. కమిటీ సభ్యులు చైర్మన్‌గా గ్రంథి భాస్కర్, సభ్యులు యల్లంపల్లి శ్రీరాములు, అర్వపల్లి వీరాంజనేయులు, జరపాల మోతి భాయి, శనగవరపు గోపీనాథ్ శాస్త్రి, గుళ్ళనాగలక్ష్మి, కోడూరి శ్రీనివాసరావు, దీవిమాధవ రామాచార్యులు ప్రమాణం చేశారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త ఎన్. సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, టీడీపీ పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, కార్యదర్శి ఎం.రవి, బీజేపీ నాయకులు జి.హేమ, ఎం. శివనాగేశ్వర రావు, కె. కొత్త కుమారి, కె. లక్ష్మీ తిరుమల, కె.ప్రమీల, ఏ. రమా దేవి, జి. సాంబశివరావు, శ్రీనివాసా గుప్తా, సి. కష్ణమూర్తి పాల్గొన్నారు.

వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్‌గా కొమెరా దుర్గారావు

ప్రజాశక్తి - మాచర్ల


దుర్గారావు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా మాచర్ల పట్టణానికి చెందిన టిడిపి నాయకులు కొమెరా దుర్గారావు నియమితులయ్యారు. ఆయన మాట్లాడుతూ తన పట్ల నమ్మకంతో వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, గొట్టిపాటి రవికుమార్, పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకష్ణదేవరాయలు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డికి కతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి మరింత కష్టపడి పని చేస్తానని, వడ్డెర్ల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని దుర్గారావు స్పష్టం చేశారు. దుర్గారావుకు వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ పదవి రావడం పట్ల కూటమి నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ దుర్గారావుకు శుభాకాంక్షలు తెలియజేశారు.


సుబ్బారావుకు నివాళి అర్పిస్తున్న మర్రి రాజశేఖర్

ముత్తవరపు సుబ్బారావుకు నివాళి

ప్రజాశక్తి - యడ్లపాడు

మండల కేంద్రమైన యడ్లపాడు గ్రామపంచాయతీ మాజీ వైస్ ప్రెసిడెంట్ ముత్తవరపు సుబ్బారావు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొని వారి స్వగృహం వద్ద ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్, సోమేపల్లి వెంకటసుబ్బయ్య పరామర్శించారు. వారి వెంట కల్లూరి బుల్లియ్య, కల్లూరి బుజ్జి, కల్లూరి శ్రీనివాసరావు, కల్లూరి హరిబాబు, గోనుగుంట్ల శ్రీధర్, గోనుగుంట్ల శ్రీను, అత్తోట రామారావు, దొప్పలపూడి రాజేష్, జరుగుల అంజి గారు, పోపూరి రాఘవయ్య, పోపూరి వెంకయ్య, పాల హరిబాబు, జరుగుల శంకర్ ఉన్నారు.


ఉపాధాయులను సన్మానించిన లయన్స్ క్లబ్ సభ్యులు

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి - సత్తెనపల్లి

ఉత్తమ పౌరులను తీర్చిదిద్ది ఉత్తమ సమాజాన్ని స్థాపించడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని పల్నాడు జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి కాపు సత్య నారాయణ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి టౌన్ అధ్యక్షులు లయన్ బండ్లమూడి వీరాంజనేయులు అధ్యక్షతన ఈ నెల 5వ తేదీన పట్టణంలోని ఐఎంఏ హాల్‌లో అత్యంత వైభవంగా జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మరో విశిష్ట అతిథిగా విచ్చేసిన సత్తెనపల్లి మండల విద్యాశాఖ అధికారి అనంతవరం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులూ నిరంతర విద్యార్థులే అనీ, మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్యతను మెరుగుపరుచుకుంటూ విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దాలన్నారు. విద్యారంగంలో విశిష్ట సేవలు అందించిన ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి ప్రశంసా పత్రం జ్ఞాపిక, దుశ్శాలువ, వస్త్ర కిరీటం, పూలమాలలతో సత్కరించారు. లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు, మంచి కంటి వెంక టేశ్వరరావు వై.పి. మురళీకష్ణ మాస్టర్ ఆఫ్ సెర్మనిగా వ్యవ హరించగా క్లబ్ కార్యదర్శి ముద్దా రమేష్, కోశాధికారి బత్తుల రోశయ్య, సీనియర్ సభ్యులు డాక్టర్ పి.షకీలాశ్రీధర్, కంబాల వెంకటేశ్వరరావు, తోట చిన్న సాంబశివయ్య, తవిటి భావ నారాయణ, పొన్నగంటి కిషోర్ కుమార్, కోట వెంకటేశ్వర్లు, పొత్తూరి రామకోటయ్య, కె. విష్ణువర్ధన్, పి.వెంకటేశ్వర్లు, కె.రాజు, కొప్పురావూరి రాజ శేఖర్, జి. శ్రీనివాసరావు, తోట పద్మ, వి.కృష్ణమా చార్యులు, డాక్టర్ ఆళ్ల శారద పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ఎంతో గౌరవముందని మున్సిపల్ చైర్మన్ షేక్ మదర్ సాహెబ్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ మాచర్ల ఆధ్వర్యంలో స్థానిక చక్రధర్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం రాత్రి ఉపాధ్యాయులను సన్మానించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ మదార్ సాహెబ్ విచ్చేశారు. కార్యక్రమా నికి చక్రధర డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కే. సాయి మార్కొండారెడ్డి అధ్యక్షత వహించగా చుండూరు వెంకటేశ్వర్లు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు, అధ్యాపకులను సన్మానించి సర్టిఫికెట్లను బహుకరించారు. మున్సిపల్ కమిషనర్ డి.వేణు బాబు, యూనివర్సిటీ ప్రొఫెసర్ షేక్‌ఆఫ్జల్, రిటైర్డ్ డిప్యూటీ డివో రామ కృష్ణారావు, లయన్స్ అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి పాస్ట్


మాచర్లలో....

ప్రెసిడెంట్ ఓరుగంటి చెన్నకేశవరావు, మేడంనాగేశ్వరావు, అల్లం కోటిరెడ్డి, మాజీ చైర్మన్ బత్తుల ఏడుకొండలు, కళాశాల డైరెక్టర్ మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



ప్రిన్సిపల్ శివ నాగేశ్వరరావును సత్కరిస్తున్న యాజమాన్యం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రతి వ్యక్తి జీవితంలో ఉన్నత స్థానం గురువుదేనని విద్యార్థులను విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దటంలో గురువు కషి వెలకట్టలేనిదని వశిష్ట జూనియర్ కళాశాల చైర్మన్ మద్దుల కోటేశ్వరరావు అన్నారు. మాజీ ఉప రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా శుక్రవా రం నరసరావుపేట పట్టణం రెడ్డి నగర్ లోని వశిష్ట జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అభినం దన సభలో కళాశాల అధ్యాపకులను సత్కరించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. ముఖ్య అతిధులుగా సీనియర్ అధ్యాపకులు నడింపల్లి సుబ్బారావు, కామేపల్లి రమేష్ రాధాకృష్ణన్ జీవిత చరిత్ర వివరించారు. కళాశాల చైర్మన్ కోటేశ్వరరావు మాట్లాడు తూ వ్యక్తిత్వ సంపన్నులకు నిలయంగా భారతా వని విరాజిల్లాలంటే అలాంటి మార్పు దిశగా సమాజాన్ని నడిపించ గలిగిన శక్తి తల్లిదండ్రులకు, గురువులకు మాత్రమే ఉంటుందని' డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అన్నారని గుర్తు చేశారు. కళాశాల డైరెక్టర్ మద్దుల నరేష్‌కుమార్ మాట్లాడుతూ నేటి సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో విలువైనదని అన్నారు. అధ్యాపకులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహు మతులు అందజేశారు. వైస్ చైర్మన్ నర్రా శేషగిరిరావు, డైరెక్టర్లు నల్లపాటి శ్రీకాంత్, బవిరి శెట్టి మదన రాజారావు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

పాత్రికేయులకు సన్మానం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

వాసవి క్లబ్స్ 2025 సెప్టెంబర్ నెల వారో త్సవాలలో భాగంగా 6వ రోజు శనివారం పాత్రికేయుల సేవలను గుర్తించి వారికి ప్రోత్సాహకంగా సన్మాన కార్యక్రమం జిల్లా వి. 204 ఏ.వాసవి క్లబ్ (768) చిలకలూరిపేట తరపున పట్ట ణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆర్యవైశ్య క ళ్యాణ మండపంలో నిర్వహించారు. సి.సి.న్యూస్ పాత్రికేయులు దార్ల బుచ్చిబాబు, వార్త పేపర్ ఇంచార్జ్ దండాగోపి, ప్రజాశక్తి విలేఖరి పి.శ్రీనివాసరావును సన్మానించారు. క్లబ్ అధ్యక్షులు ఐ.వెంకట ప్రసాద్ మాట్లాడుతూ పాత్రికేయ వత్తి కట్టి మీద సాము లాంటిదన్నారు. పేద, మధ్యతరగతి వారి పక్షాన నిలబడి విప్లవాత్మక సమస్యలను వెలికి తీస్తున్న


పాత్రికేయులను సన్మానిస్తున్న వాసవీక్లబ్ సభ్యులు

ప్రజాశక్తికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.వాసవి క్లబ్ అధ్యక్షులు అయితా వెంకట ప్రసాద్, క్లబ్ కోశాధికారి. శనగపల్లి వెంకటేశ్వరరావు, ఇంటర్ నేషనల్ డైరెక్టర్ కొలిశెట్టి శివ సుబ్రహ్మణ్యం, క్లబ్ సభ్యులు చేవూరి కష్ణమూర్తి, శిఖాకొల్లి రామారావు,ఆలపా టి.కాలేషా, పొట్టి సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి అధిక ప్రాధ్యాన్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మాచర్ల

ప్రజారోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధ్యాన్యత ఇస్తున్నట్లు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నూతన 108అంబులెన్సు వాహనాన్ని ఎమ్మెల్యే జూలకంటి ప్రారంభించి మాట్లాడారు. ఈ మధ్య జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో ప్రజల అత్యవసర వైద్యసేవల నిమిత్తం అడ్వాన్స్ లైఫ్ సపోర్టుతో కూడిన108 అంబులెన్సు వాహనం కావాలని కోరగా, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నూతన వాహనాన్ని ప్రభుత్వాసుపత్రికి అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూరిం టెండెంట్ డాక్టర్ కెపి. చారి, డాక్టర్ ఉదయభాను, డాక్టర్ రేవతి, డాక్టర్ మురళీ, డాక్టర్ లావణ్య, డాక్టర్ రాణి, డాక్టర్‌వంశీ, డాక్టర్ వివేక్, హెడ్‌నర్సు ఎమిలి ఫ్లోరెన్స్ పాల్గొన్నారు.

మహిళా ప్రయాణికులకు ఇబ్బంది కలిగించొద్దు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న మహిళలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆర్టీసీ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) అప్పలరాజు అన్నారు. శనివారం నెల్లూరు ఎగ్జిక్యూటివ్స్ డైరెక్టర్ జి.నాగేంద్రప్రసాద్, పల్నాడు డిపిటిఓ అజితకుమారితో కలసి అప్పలరాజు మాచర్ల ఆర్టీసీ డిపో, బస్‌స్టాండ్‌లను సందర్శించారు. గ్యారేజ్‌లో మొక్కలు నాటి, గేటు మీటింగు నిర్వహించారు. స్త్రీశక్తి స్కీం ప్రాముఖ్యత గురించి వివరించినారు. వీరివెంట డిపోమేనేజర్ బత్తుల వీరాస్వామి ఉన్నారు.


అన్నవితరణ చేస్తున్న ఎమ్మెల్యే పుల్లారావు

మాలధారులకు వితరణ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

గణపవరం గ్రామంలో ఎం. వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, సుబ్బారావు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు 41రోజులు అన్నదాన వితరణను శనివారం నుంచి ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాసనస భ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్న వితరణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త తోట రాజా రమేష్ యువ నాయకులు చరణ్ తేజ, మార్కెటింగ్ యాడ్ కమిటీ చైర్మన్ షేక్ కరీముల్లా మున్సిపల్ చైర్ పర్సన్ రఫాని, తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త సదాశివరావు, జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.


వేదమణిని సత్కరిస్తున్న ప్రధానోపాధ్యయులు, ఇతరులు

కోట వేదమణికి సత్కారం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక పండరీపురంలోని బిఆర్ఐజి మున్సిపల్ హైస్కూల్లో 2012 నుండి 10 ఆంధ్ర విద్యార్థునుల బెటాలియన్‌కు అనుబంధంగా ఎంసిసి విద్యార్థులకు శిక్షణ ఇస్తూ ఏఎంఓ గా విధులు నిర్వహిస్తున్న కోట వేదమణి పల్నాడు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2025 అందుకున్న సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గేరా నాగేశ్వర రావు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది సన్మానించారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డునూ అందుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

శ్రీ మద్ది కామయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ పసుమర్రులో ఈ యేడాది పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ఆంగ్లంలో వంద మార్కులకు గాను 90 మార్కులు కంటే పైబడి మార్కులు తెచ్చుకున్న తొమ్మిది మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు షేక్ మహమ్మద్ యాసీన్ రూ.9వేలను శనివారం ప్రదానం చేశారు. 11 సంవత్సరాలుగా పదో తరగతి విద్యార్థులకు అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు వై.హనుమంతరావు అధ్యక్షత వహించారు.


పట్టాభి రామారావును సత్కరించిన నాయకులు

పట్టాభి రామారావు సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని విజెఎల్ పెరల్స్ అండ్ జూలరీస్ అధినేత, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు, అయ్యప్ప స్వామి దేవ స్థానం కమిటీ అధ్యక్షులు వేలంపల్లి రవిశంకర్ ఆధ్వర్యంలో శనివారం చిట్టిప్రోలు పట్టాభి రామారావును ఆయన నివాసంలో సన్మానించారు. రవిశంకర్ మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాలుగా హిందీ ఉపాధ్యాయునిగా వేలాదిమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించిన చిట్టిప్రోలు పట్టాభి రామారావును సత్కారించడం సంతోషంగా ఉందన్నారు. ప్రముఖ పిల్లల వైద్యనిపుణులు, వెంకటేశ్వర స్వామి ఆర్యవైశ్య కళ్యాణ మండపం కమిటీ అధ్యక్షులు డాక్టర్ ఆరవపల్లి సురేష్ పాల్గొని ప్రసంగించారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న యాజమాన్యం


ఎస్ఎల్ఎం చైతన్య హైస్కూల్లో గురుపూజోత్సవం

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక ఎస్ఎల్ఎం చైతన్య హైస్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు జగదాపు కాశీ రావు, ఇంగ్లీష్ అధ్యాపకులు డి.ఎస్.కె.శర్మలను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. శ్రీ కాశీరావు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రమశిక్షణ మరియు మన చక్కటి సంస్కృతిని కూడా అలవర్చుకోవాలన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిఎంఆర్ ఇంజనీరింగ్ కాలేజీ విశ్రాంత ఆచార్యులు డాక్టర్ వెనిగళ్ల శ్రీనివాస్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నిర్మల, ఎస్.సరళకుమారి, పి.సుభాషిణి, ఎస్.రామ్‌చందు, శ్రావణి, సురేఖ, గణేష్ పాల్గొన్నారు.

డాక్టర్ నాగశ్యామలరావుకు సన్మానం

ప్రజాశక్తి - మంగళగిరి



నాగ శ్యామల రావు సన్మానిస్తున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్

మంగళగిరి పట్టణంలోని వి.టి.జె.ఎం. అండ్ ఐ.వి.టి.ఆర్. డిగ్రీ కళాశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విశిష్టమైన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యా వాచస్పతి అవార్డు గ్రహీత, డాక్టర్ కొసనం నాగ శ్యామలరావును ఘనంగా సన్మానించారు. కళాశాల ప్రిన్సిపాల్ జి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ నాగ శ్యామలరావు మంగళగిరి సీకే జూనియర్ కళాశాలలో సుమారు 34 సంవత్సరాల పాటు లెక్చరర్‌గా సేవలు అందించారని, 2019 జూలైలో ఉద్యోగ విరమణ చేసిన అనంతరం తన జీవితాన్ని పూర్తిగా సామాజిక సేవలకు అంకితం చేశారని కొనియాడారు. కళాశాల కరస్పాండెంట్ వెనిగళ్ళ వెంకట తాతారావు మాట్లాడుతూ గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ అందుకోవడం ఆయనకు లభించిన విశిష్ట గౌరవమని పేర్కొన్నారు. యోగ సాధన, సామాజిక సేవా రంగాలలో విశేష కృషి చేసి సమాజంలో మంచి మార్పుకు దోహదపడ్డారని ఆయన వివరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కెమిస్ట్రీ లెక్చరర్ జి.అనూష, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని డాక్టర్ నాగ శ్యామలరావును అభినందించారు.



శంకుస్థాపన చేస్తున్న ఛైర్‌పర్సన్ రాధిక

సిసి రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి - తెనాలి

పురపాలక సంఘం పరిధి లో 15వ వార్డు మల్లాది వారి వీధి లో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి మున్సిపల్ ఛైర్ పర్సన్ తాడిబోయిన రాధిక శనివారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.13.25 లక్షల అంచనా వ్యయంతో రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ (ఎఫ్ఏసి) పి.శ్రీకాంత్, 15వ వార్డు కౌన్సిలర్ జి.కోటేశ్వర రావు, 34వ వార్డు కౌన్సిలర్ పేరం సంజీవ రెడ్డి, డీఇ శ్రీనివాసులు, అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ జానీబాషా, వార్డు ప్రజలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని పారిశుద్ధ్య కార్మికుల రెండు నెలల పెండింగ్ జీతం వెంటనే చెల్లించాలని శనివారం పని విరామ సమయంలో పారిశుద్ధ్య కార్మికులు తుళ్లూరులో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం.రవి మాట్లాడుతూ రాజధాని అమరావతిలో పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు మూడో నెల గడుస్తున్నా ఈరోజు వరకు జీతాలు చెల్లించకపోవడం అన్యాయమని అన్నారు. అధికారులకు కార్మికులు అర్జీ అందజేసినా ఇప్పటివరకు జీతం చెల్లించేందుకు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం శోచనీయమని అన్నారు. రాజధానిలో వెట్టిచాకిరి చేయలేక, జీతాలు సక్రమంగా రాక,ఇస్తున్న అరకొర జీతాలు చాలక, ఇప్పటికే సగం మంది పారిశుద్ధ్య కార్మికులు విధులు మానేశారని, కార్మికుల సంఖ్యను పెంచకపోవడంతో పని భారం పడి అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు. అధికారుల్లో స్పందన



నిరసన తెలుపుతున్న పారిశుద్ధ్య కార్మికులు.

లేకపోవడంతో సోమవారం నుండి రెండు నెలల పెండింగ్ జీతాలు చెల్లించాలని, జీతాలు పెంచాలని, కార్మికులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసనబాట పట్టనున్నారని తెలిపారు. కార్యక్రమంలో రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం కార్యదర్శి కుంభా గోపిరాజు,నాయకులు లేళ్ల సుఖవేణి, ఎన్.వీర్లంకమ్మ, సిఐటియు నాయకులు పాబత్తుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి - పెదకాకాని

భారత తొలి ఉప రాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు ప్రశంసనీయమని తక్కెళ్ళపాడు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జి.ఎం శ్రీనివాసరెడ్డి అన్నారు. రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని టీచర్స్ డే వేడుకలు దేశమంతా చేసుకుంటారని తెలిపారు. శనివారం పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులనుద్దేశించి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ తొలినాళ్లలో పలు విశ్వవిద్యాలయాలలో వైస్ ఛాన్సలర్‌గా సేవలు అందించారని, దేశ ప్రగతికి వారు చేసిన సేవలు ప్రశంసనీయం అన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులు



ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డిని సత్కరిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

వారి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం.బాలాజీ

ప్రజాశక్తి - మంగళగిరి

సిఐటియు అఖిలభారత 18వ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం.బాలాజీ కోరారు. శనివారం మంగళగిరి పట్టణంలో మున్సిపల్ కార్మికులతో గ్రూప్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ జనవరి 4వ తేదీన విశాఖపట్నంలో జరిగే కార్మిక మహా ర్యాలీలో అన్ని రంగాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు. తొలగించిన కార్మికుల్ని తిరిగి పనులు తీసుకోవాలని, కార్మికులకు ఇవ్వాల్సిన చెప్పులు సభ్యులు నూనెలు పారలు గత రెండు సంవత్సరాలుగా ఇవ్వటం లేదని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులు గతంలో 17 రోజుల చేసిన సమ్మె కాలపు ఒప్పందాలకు జీవోలు ఇవ్వాలని, మున్సిపల్ కార్మిక లను పర్మినెంట్ చేయాలని, వయోపరిమితిని 62 సంవత్సరాలకు పెంచాలని, గ్రాట్యూటీ ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని అన్నారు. సెప్టెంబర్ నెలలో జరిగే ఆందోళనలో భాగంగా నిరసనలు, ర్యాలీలు, రిలే నిరాహార దీక్షలు తదితర దశల వారీగా జరిగే ఆందోళన కార్యక్రమాలలో మున్సిపల్ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని బాలాజీ కోరారు.

ఎంఆర్‌సిలో ఘనంగా టీచర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి - చేబ్రోలు

శనివారం చేబ్రోలు ఎంఆర్‌సిలో టీచర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారులు రఘు చలపతిరావు ఆర్.సుబ్బారావు ఆధ్వర్యంలో మండల ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రశంసలు అందుకుంటున్న ప్రతి ఒక్క ఉపాధ్యాయుడికి అభినందనలు తెలియజేశారు. అభినందన సభలో ప్రస్తుతం చేబ్రోలు లో పనిచేస్తున్న ఈ సంవత్సరం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత 9వ, 2వ, 1వ తరగతుల తెలుగు పాఠ్య పుస్తకాల రచయిత డాక్టర్ అవ్వారి పద్మావతి, ఎన్‌జిటి., మండలపరిషత్ మోడల్ స్కూల్, చీలిపాలెం ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు శేకూరు జడ్‌పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు టి.విజయలక్ష్మి, కెసి హైస్కూల్ కొత్త రెడ్డిపాలెం నుండి సిహెచ్ చల్లా శివ శంకరరెడ్డి, పి శ్రీనివాసమూర్తి ఎస్జీటీ ఎంపీపీ ఎస్ (ప్రైమరీ) వేజెండ్ల, ఎం వి ఎస్ లక్ష్మి కుమారి ఎస్జిటి ఎంపీపీఎస్ (బిఎఫ్ఎస్) వేజెండ్లలను సత్కరించి, అభినందించారు. ఎన్‌రోల్‌మెంట్ పెంచడంలో, పాఠశాల నిర్వహణ,



ఉపాధ్యాయులకు సన్మానం

విద్యార్థుల ప్రగతి సాధించుటలో ముందు వరుసలో ఉన్న టీచర్లకు, మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 10 మందికి శాలువలతో సత్కరించి పూలమాలలు వేసి మెమొంటోలు అందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ ఏపీటీఎఫ్ ఎస్ టి యు యూనియన్ లీడర్స్ మాట్లాడుతూ సమస్యలు ఎన్ని ఉన్నా పని భారం పెరిగినా ఏ ఉపాధ్యాయుడు ఒత్తిడికి గురికాకుండా పిల్లలకు న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని పాఠశాలలను అభివఅద్ధి పదంలో నడిపించాలని కోరారు. కార్యక్రమములు సీఆర్పీలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

277వ రోజుకు దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

చట్ట ప్రకారం తమకు రావాల్సిన బకాయిలు కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శనివారం నాటికి 277వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలలో సాలి లాజర్ బాబు, సాలి పుష్పలీల, దామవరపు సువర్ణకుమారి, మొలకశారదా, ఉప్పు కాసమ్మలు కూర్చున్నారు. దీక్షలను సీఐటీయూ నాయకులు వి.దుర్గారావు, కార్మికులు షేక్ సుభాని, బురగ అంకయ్య, వై సాంబశివరావు, తుపాకుల నాగేశ్వరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్లక్ష్య ధోరణి విడనాడి, ప్రభుత్వం సమస్య పరిష్కారం ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వై.రమాదేవి, ఎ.విజయశ్రీ, హిమాంబి, శారమ్మ, దుర్గాభవాని, వి.రిబ్కా, డి.నాగమల్లీశ్వరి, మల్లె శివకుమారి, గురవయ్య, హగ్గయ్య, ఆశీర్వాదం, సూర్యప్రకాష్ పాల్గొన్నారు..

సామూహిక రక్త పరీక్షలు

ప్రజాశక్తి - మంగళగిరి



పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

పాత మంగళగిరి జి ఆర్ స్కూల్ ఎదురుగా మంగళగిరి మలేరియా సబ్ యూనిట్ అధికారులు సామూహిక రక్త పరీక్షలు శనివారం చేశారు. ఇటీవల వర్షాలు కురిసిన సందర్భంగా జ్వరాలు, అంటువ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తగా సామూహిక రక్త పరీక్షలు నిర్వహిస్తున్నట్లుగా మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీమన్నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది రామరాజు, సూపర్‌వైజర్ సైదులు, కడియం శ్రీనివాసు, సంఘం శ్రీనివాసు, చల్లపల్లి శ్రీనివాసు, నటరాజు, కిరణ్ మోడీ, మల్లేశ్వరరావు, ఏఎన్ఎం వనజ, ఆశా కార్యకర్త స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

హేమలతకు సిఎం అభినందన

ప్రజాశక్తి - తెనాలి



రాష్ట్ర ఉత్తమ అధ్యాపకురాలిగా ఎంపికైన స్థానిక జెఎంజె మహిళా కళాశాల హోమ్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ పాటిబండ్ల హేమలతను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ అభినందించారు. గురుపూజోత్సవం సందర్భంగా ఆమెకు సీఎం చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ గాదె థెరీశమ్మ, ప్రిన్సిపాల్ డాక్టర్ శాంత, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రోజ్ లిన్ 34 సంవత్సరాలుగా అంకితభావంతో పనిచేసిన ఆమెకు గుర్తింపు లభించిందని కొనియాడారు. ఆమెకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

యూరియా సరఫరాపై పరిశీలన

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలో యూరియా సరఫరా జరుగుతున్న విధానాన్ని సంయుక్త వ్యవసాయ సంచాలకులు ఎం.విజయ భారతి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమకు సరిపడా మాత్రమే ఎరువులు తీసుకోవాలని అధికంగా తీసుకొని నిల్వ చేయడం చేయకూడదని హెచ్చరించారు . మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు దాదాపు 1150 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయడం జరిగిందని అన్నారు. ఇంకా అవసరమైన ఎరువులు ఎప్పటికప్పుడు రైతు సేవ కేంద్రాలద్వారా రైతులకి అందుబాటులో ఉంచడం జరుగుతుందని చెప్పారు. మండల వ్యవసాయ అధికారి పి.ప్రియదర్శిని మాట్లాడుతూ ఎరువులు ఎక్కడైనా అధిక ధరలు అమ్మిన యెడల అలాంటి వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు .



స్కూల్ డైరెక్టర్ శ్రీహరిని సన్మానిస్తున్న అతిథులు

శ్రీవిజేత హైస్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవం

ప్రజాశక్తి - గుంటూరు

స్థానిక ఏటి అగ్రహారంలోని శ్రీవిజేత హై స్కూల్లో శనివారం టీచర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్కూల్ డైరెక్టర్ చేబ్రోలు శ్రీహరి డాక్టర్ సర్వేపల్లి రాధాకఅష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అర్బన్ బ్యాంక్ చైర్మన్ బోనబోయిన శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులతో మమేకమై వారి ఉన్నత భవిష్యత్తుకు తోడ్పాటు అందించాలన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే ఉపాధ్యాయుడిగా వారి భవిష్యత్‌కు బాటలు వేయాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు జి.వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, 31వ డివిజన జనసేన అధ్యక్షులు షేక్ లాల్ అహ్మద్, స్కూల్ ప్రిన్సిపల్ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

21న జాషువా పద్య పఠన పోటీలు

ప్రజాశక్తి - గుంటూరు

నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 130వ జయంతిని పురస్కరించుకొని సెప్టెంబర్ 21న జాషువా పద్యపఠన పోటీలు నిర్వహిస్తున్నట్లు గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల నిర్వహణ కమిటీ కన్వీనర్ ఎన్.భావన్నారాయణ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోటీలు సీనియర్స్, జూనియర్స్ (విద్యార్థులు) విభాగాలలో జరుగుతాయన్నారు. పోటీల ముగింపు సందర్భంగా బహుమతి ప్రధానం జరుగుతుందన్నారు. 21వ తేదీ ఉదయం 10 గంటలకు నుంచి 2/7 బ్రాడీపేట, జాషువా విజ్ఞాన కేంద్రంలో పోటీలు ప్రారంభమవుతాయని చెప్పారు. ఈ పోటీలు పి.వి.రమణ, జి.లూథర్ పాల్ ఆధ్వర్యంలో జరుగుతాయని, ఆసక్తి ఉన్న వారు 8639216049, 7569116080 నంబర్లలో సంప్రదించాలన్నారు.



అభినందిస్తున్న డీఈఓ సి.వి.రేణుక

ఉత్తమ ఉపాధ్యాయినులకు డీఈఓ అభినందన

ప్రజాశక్తి - గుంటూరు

స్థానిక బ్రాడీపేటలోని శారదా నికేతన్‌లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం పొందిన గణితం ఉపాధ్యాయురాలు పి.సునీతరజని, హిందీ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం పొందిన పి.లక్ష్మిప్రసన్న కుమారిని జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి.రేణుక శనివారం తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభించారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ శతాబ్ద చరిత్ర కలిగిన శారదానికేతన్ విద్యాసంస్థల్లోని ఉపాధ్యాయులకు ఈ ఏడాది రెండు ప్రతిష్టాత్మక డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉత్తమ ఉపాధ్యాయ ప్రతిభా పురస్కారాలు అందుకోవటం అభినందనీయ మన్నారు. కార్యక్రమంలో ఉర్దూ డిఐ షేక్ ఖాసిం, శారదా నికేతన్ హెచ్‌ఎం ఎన్.ఉషాకుమారి తదితరులు పాల్గొన్నారు.

9న షూటింగ్ బాల్ జిల్లా జట్ల ఎంపిక

ప్రజాశక్తి - మేడికొండూరు

గుంటూరు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 9న కొర్రపాడు గ్రామంలో గుంటూరు జిల్లా జూనియర్ బాల బాలికల జట్లు ఎంపిక జరుగుతుంది జిల్లా షఉటింగ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి అనిల్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 13 ,14 తేదీలలో నెల్లూరు జిల్లా బుచ్చిలో జరిగే రాష్ట్రస్థాయి జూనియర్ పోటీల్లో పాల్గొంటారని అన్నారు. హాజరయ్యే క్రీడాకారులకు ఒక నిర్దిష్టమైన అర్హత ప్రమాణాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా క్రీడాకారులు 01/04/ 2006 తర్వాత పుట్టిన వారై ఉండాలి అని, వారి యొక్క ఆధార్ కార్డు వెంట తీసుకురావాలని తెలిపారు.

నిర్లక్ష్యానికి నిదర్శనం

వీక్షణం

వివిధ శాఖల అధికారుల నిర్లక్ష్యానికి గుంటూరు రూరల్ మండలం తురకపాలెంలో జరిగిన అసాధారణ మరణాలు సాక్షిభూతాలుగా నిలుస్తున్నాయి. రెండు నెలల వ్యవధిలో 22 మంది మృతికి వేర్వేరు కారణాలు ఉన్నాయి. గ్రామీణ నీటి పారుదల, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, రెవెన్యూ, ఎక్సైజ్ శాఖలతో పాటు ఇంకా అనేక శాఖలు తురకపాలం ఘటనకు బాధ్యత వహిచాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామంలో అసాధారణ మరణాలలో ఎక్కువ మంది మృతికి మద్యం కూడా కారణంగా నిలుస్తోంది. గ్రామంలో ఐదు బెల్టు షాపులు ఉన్నా ఎక్సైజ్ శాఖ ప్రేక్షకపాత్ర పోషించింది. కొంత మంది అతిగా మద్యం సేవించి మృతి చెందినట్టు ప్రభుత్వం ప్రాథమిక నివేదికల్లో వెల్లడించింది. మద్యం వల్ల చనిపోతున్నారని తొలుత తురకపాలెం మరణాలను కూడా ఉన్నతాధికారులు తేలికగా తీసుకున్నారు. గ్రామంలో శానిటేషన్ అధ్వానంగా ఉన్నా గ్రామీణ నీటిపారుదల శాఖ, జిల్లా పరిషత్, మండల పరిషత్, పంచాయతీరాజ్ శాఖ ఏమాత్రం పట్టించుకోలేదు. గ్రామంలో చెరువు నీరు పూర్తిగా కలుషితం అయిపోయింది. గ్రామంలో పెద్ద ఎత్తున బోర్లు వేసి మినరల్ వాటర్ పేరుతో నీళ్ల వ్యాపారం కొంత మంది సాగించారు. ఈ క్రమంలో ఏర్పడిన గోతుల్లో మరుగునీరు చేరి దోమల వ్యాప్తి పెరిగింది. గ్రామానికి సమీపంలోని క్రషర్ల వల్ల రాతి బూడిద (పొల్యూషన్) వ్యాప్తితో పలువురికి శ్వాస కోశ వ్యాధులు సంభవించాయి. తాగునీటి కలుషితం అయి పలువురికి బ్యాక్టీరియా వ్యాప్తి జరిగింది. గ్రామంలో శానిటేషన్ అధ్వానంగా ఉన్నా గుంటూరులోనే ఉంటున్న వివిధ శాఖల జిల్లా అధికారులు గ్రామంపై కన్నెత్తి చూడటం లేదు. ప్రజల మరణాలంటే వైద్యారోగ్య శాఖ అని, పారిశుధ్యం అధ్వానంగా ఉందంటే అని పంచాయతీ వారి పని అని ఎవరికి వారు మనది కాదంటే మనది కాదని గ్రామాల వైపు దృష్టి సారించడం లేదు. కలెక్టరేట్‌కు మూడు కిలో మీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామంలో నెలకొన్న కనీస సమాచారం జిల్లా అధికారులు పట్టించుకోలేదంటే పాలనా వ్యవస్థ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కన్పిస్తుంది. గత నెల చివరి వారంలో తురపాలెంలో అసాధారణ మరణాల అంశంపై పూర్తి స్థాయిలో వెలుగులోకి వచ్చిన తరువాత జిల్లా అధికార యంత్రాంగంలో కదలిక వచ్చింది. రెండు నెలలుగా 22 మరణాలు మరణించారు. తరువాత గ్రామం మొత్తం పలు దఫాలుగా పరీక్షలు నిర్వహించారు. అయితే 22 మంది మృతికి కారణాలు ఇప్పటి వరకు వెల్లడించలేదు. శనివారం నివేదికలు వస్తాయని అధికారులు ప్రకటించినా జిల్లా అధికారులకు చేరలేదు. జూలై, ఆగస్టు మాసాల్లో ఎక్కువ మంది చనిపోవడానికి స్పష్టమైన కారణాలు వెల్లడి కాలేదు. తొమ్మిది మంది ప్రభుత్వ ఆసుపత్రిలోను, 13 మంది ప్రైవేట్ ఆసుపత్రులలోనూ ఏడుగురు ఇంటి వద్ద మృతి చెందినట్టు అధికారులు ప్రభుత్వానికి నివేదిచారు. ఇద్దరికీ బ్లడ్ కల్చర్ టెస్ట్ లో మెలైడియోసిస్ నిర్ధారించారు. తాజాగా మరో ఇద్దరికి కూడా ఇదే వైరస్ ఉన్నట్టు శనివారం ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్సకు వెళ్లిన సందర్భంగా జరిగిన పరీక్షల్లో నిర్ధారించారు. మొత్తం 22 మందిలో 17 మందికి జ్వరం, ఊపిరి ఆడకపోవడం వంటి సమస్యలు ఉన్నాయని, మరికొందరు కీళ్ల నొప్పులు, దగ్గు, తలనొప్పి ఉన్నట్లు నిర్ధారణకు వచ్చారు. మృతుల్లో ఐదుగురు స్టోన్ క్రష్, జూట్ మిల్లు కార్మికులు, నలుగురు వ్యవసాయ కార్మికులు, నలుగురు వివిధ రంగాల్లో పనిచేసేవారు ఉన్నారు. మృతి చెందిన 22 మందిలో ఎక్కువ మంది దళితులు, బడుగు వర్గాల వారే ఉన్నారు. మృతుల్లో 9 మంది తీవ్ర అనారోగ్యంకు గురి కావాడానికి అతిగా మద్యం సేవించడం కూడా ఒక కారణంగా అధికారులు నిర్ధారణకు వచ్చారు. భూగర్భ జలాల చౌర్యం, కలుషిత నీటి సరఫరా, బెల్టుషాపుల నిర్వహణ, పారిశుద్యం లోపం, వాయు కాలుష్యం కూడా మృతికి కారణంగా గుర్తించినా ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు లేవు. వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారులు జూన్, జులైలో మరణాలు పెరిగినప్పుడే దృష్టి సారించి ఉంటే ఆగస్టులో మరణాలను నియంత్రించేందుకు అవకాశం ఉండేది. వారు పట్టించుకోకపోవడం వల్ల మరణాలు మరిన్ని పెరిగాయి.

(ఎ.వి.డి.శర్మ)

చిప్స్ ప్రిన్సిపాల్‌కు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



సీఎం చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ప్రిన్సిపాల్

ప్రజాశక్తి - గుంటూరు

చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్యదేవర విద్యాధరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అంద జేసింది. విద్యాధర 31 సంవత్సరాల బోధనానుభవంతో 29 మంది పిహెచ్‌డి పరిశోధకులకు మార్గనిర్దేశనం చేయటమే కాకుండా, 88 పీజీ ప్రాజెక్టులు, 30 యూజి ప్రాజెక్టులు విజయవంతంగా పూర్తి చేశారు. ఆయన రచించిన 294 అంతర్జాతీయ పరిశోధనా పత్రాలు ప్రసిద్ధి చెందిన సోపస్, వెబ్ ఆఫ్ ఇసైన్స్ ఇన్డెక్స్ ఫార్మసీ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. గతంలో విద్యాధర ఎపిటిఐ ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు, ఐఎన్ఎస్ఒ ఉత్తమ శాస్త్రవేత్త అవార్డు, అనేక జాతీయ పురస్కారాలు అందుకున్నారు. 5 పేటెంట్లు ప్రచురించగా, మూడు పేటెంట్లు మంజూరు అయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పురస్కారం మా సంస్థ సమిష్టి కృషిని ప్రతిబింబిస్తుందని చెప్పారు. విద్యాధరకు కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, కార్యదర్శి డాక్టర్ సిఎన్.శ్రీనివాస్, కోశాధికారి రాయపాటి గోపాలకృష్ణ, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.



బహుమతులు అందుకుంటున్న ప్రిన్సిపాల్

కిట్స్ కాలేజీకి యూనివర్సిటీ స్థాయిలో గుర్తింపు

ప్రజాశక్తి - గుంటూరు

కిట్స్ కళాశాలకు బెస్ట్ స్టార్టప్ కంపెనీస్ రిజిస్ట్రేషన్లకు, బెస్ట్ నంబర్ ఆఫ్ పేటెంట్స్ గ్రాంట్స్, ఎన్‌బిఎ ఎలిజిబుల్ బ్రాంచ్‌కి అక్రిడేషన్ పొందినందుకు గాను యూనివర్సిటీ స్థాయిలో గుర్తింపు లభించిందని కళాశాల చైర్మన్ కోయ సుబ్బారావు తెలిపారు. అలాగే ఎన్‌బిఎ ఎలిజిబుల్ బ్రాంచ్‌కి అక్రిడేషన్ పొందినందుకు జె.ఎన్.టి.యు కాకినాడ 18వ వార్షికోత్సవంలో వర్సిటీ వీసీ సిఎస్ఆర్ కె.ప్రసాద్ చేతులమీదుగా ఆయా బహుమతులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు అందు కున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌కు, విభాగాధిపతులకు, అధ్యాపకులు చైర్మన్ అభినందనలు తెలిపారు.

ఆత్మగౌరవం కోసం సచివాలయ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - మాచర్ల

ఉన్నత చదువులు చదివి, గ్రూప్-2 స్థాయికి మించిన పరీక్ష రాసి, ఉద్యోగం సాధించిన తమకు తగిన గౌరవం ఇవ్వటం లేదని సచివాలయ ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉన్న వాలంటీర్ల కంటే ఎక్కువగా పని భారం కల్పిస్తూ, అటెండర్స్ కంటే తక్కువ చూపు చూస్తూ, మా మనోభావాలను, ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, మా సమస్యలను, బాధలను శాంతీయుతంగా నిరసన రూపంలో తెలియజేస్తూన్నట్లు తెలిపారు. తమ ఉద్యోగాలకు తగినట్లుగా జాబ్ చాట్ లు ప్రకటించాలని, సర్వేల భారం, క్లస్టర్ మాపింగ్ నుండి తప్పించాలని, వాట్సాప్ సర్వీస్ రిజిస్ట్రేషన్ విధులు తప్పించాలని, ఇంటింటికి తిప్పటం ద్వారా మా ఆత్మగౌరవం దెబ్బతిని, మనోధైర్యాన్ని కోల్పోయి, మానసికంగా క్షోభను అనుభవిస్తున్నామని, వెంటనే ఈ పనుల నుండి తమని తప్పించాలని రాష్ట్రప్రభుత్వానికి విన్నవిస్తున్నట్లు తెలిపారు. ఆత్మగౌరవ సమస్యతో కొట్టుమిట్టాడుతూ గత్యంతరం లేని పరిస్థితుల్లో లక్ష పాతికవేల మంది గ్రామ. వార్డు సచివాలయ ఉద్యోగుల మనోవేదన నేపథ్యంలో ఉద్యోగుల బాధను ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావాలనే ఏకైక ఉద్దేశంతో మాత్రమే నిరసన తెలియజేస్తున్నట్లు తెలిపారు. నిరసన కార్యక్రమంలో బాలసౌరి, వై. నాగేశ్వరరావు, సిహెచ్. నాగమణి, కె. రాజేంద్ర, జె. మహేష్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న సచివాలయ ఉద్యోగులు

నూటా నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - ఎఎన్‌యు



బ్రహ్మాజీరావు, త్రిమూర్తిరావు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (నూటా) నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఆచార్య పండు బ్రహ్మాజీరావు, ఆచార్య ఎం.త్రిమూర్తిరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికలకు సంబంధించిన ఉత్తర్వులను ఎలక్షన్ అధికారి ఆచార్య ఎస్.మురళీమోహన్ శనివారం విడుదల చేశారు. పర్యావరణ విభాగానికి చెందిన ఆచార్య పండు బ్రహ్మాజీరావు నూటా నూతన అధ్యక్షులుగా ఎన్నిక కాగా, సోషియాలజీ, సోషల్ వర్క్ విభాగానికి చెందిన ఆచార్య ఎం.త్రిమూర్తిరావు కార్యదర్శిగా ఎన్నికయ్యారు. యూనివర్సిటీ విసి ఆచార్య కె.గంగాధరరావు, రెక్టార్ ఆచార్య రత్నషీలామణి, రిజిస్టార్ ఆచార్య జి.సింహాచలం, పలువురు అధికారులు, సిబ్బంది అభినందించారు.



మాట్లాడుతున్న లావు రత్తయ్య

విద్యార్థులతో మమతానుబంధం ఉండాలి

ప్రజాశక్తి - గుంటూరు

విద్యార్థులతో ఉపాధ్యాయులకు మమతానుబంధం ఉండాలని విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో శనివారం ఉపాధ్యాయుల దినోత్సవం నిర్వహించారు. లావు రత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు విలువలు కూడా నేర్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా వారి సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని సూచించారు. సమాజంలోనే అత్యున్నత వఅత్తి ఉపాధ్యాయ వఅత్తేనని పేర్కొన్నారు. ఉపాధ్యాయుడి నుంచి రాష్ట్రపతి వరకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఎదిగిన తీరు అందరికీ ఆదర్శమని చెప్పారు. కార్యక్రమంలో వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ ప్రసంగించారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పలు క్రీడల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ డీ.విజయరాము తదితరులు పాల్గొన్నారు.